


13వ పేజీలో..


## ప్రతి సబ్జెక్టులో కనీసం 70 శాతం, వచ్చే విధంగా టీచర్లు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 13, సెప్టెంబర్ 2025 16 పేజీలు

# నిర్వహణకు నిధులు విడుదల




**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై ఎన్నో చర్యలను తీసుకుంటుంది. వినూత్న పథకాలను ప్రవేశ పెడుతూ అమలు చేస్తుంది. విద్యార్థుల సంఖ్య పెంపు సౌకర్యాల కల్పన ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, నూతన బోధనా పద్ధతులు ప్రవేశపెట్టి అమలు చేయటము తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వము పనిచేస్తుంది. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా అందజేయడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని కూడా అమలు చేస్తున్నారు. ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం అందిస్తున్నారు. ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలను ఖాతాల్లో జమ చేస్తున్నారు. మరెన్నో పథకాలను ప్రవేశ పెడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారు.

- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధుల కేటాయింపు
- మూడు మాసాలుగా ఎదురుచూపులు
- కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- మెరుగైన ఫలితాల సాధనపై ఫోకస్

ఈ క్రమంలోనే పాఠశాలల నిర్వహణకు ప్రతి సంవత్సరం ప్రభుత్వము నిధులు మంజూరు చేస్తుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఈ నిధులు పాఠశాలలకు కేటాయిస్తారు. కానీ ఈ విద్యా సంవత్సరం ఆలస్యమైంది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మూడు మాసాలుగా పాఠశాలల నిర్వహణకు సంబంధించి నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వము ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిధులను మంజూరు చేసింది. ప్రభుత్వ జిల్లా పరిషత్తు పాఠశాలలకు, కేజీబీవీ లకు, ఆదర్శ, గిరిజన సంక్షేమ పాఠశాలలకు కంపోజిట్ స్కూల్ గ్రాంట్ ను మంజూరు చేశారు. ఈ విద్యా సంవత్సరానికి చెల్లించాల్సిన నిధుల్లో 50 శాతం రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు రూ.2,79,65,000 మంజూరయ్యాయి.

2 లో..



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రం నుండి మొరిపిరాల గ్రామాల మధ్యలో ప్రవహిస్తున్న బిక్కేరు వాగు ని పరిశీలించి భారీ లోతట్టు ప్రాంతాలలో లో లెవెల్ కాజ్ వే ల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ లో లెవల్ కాజ్ వే పై నుండి బిక్కేరు వాగు వరద ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవ్వరూ కూడా వాగు దాటడానికి ప్రయత్నం చేయవద్దని, సెల్ఫీలు ఫోటోలు దిగడానికి వెళ్లకూడదన్నారు.

2వ పేజీలో..

# దంచికొట్టిన వాన





2 లో..

**వాగుల వద్ద బారికేడ్లు పెట్టి రాకపోకలు నిలిపివేసిన పోలీసులు**

**భువనగిరి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):**

గురువారం సాయంత్రం ఆలేరు మండలంలో కురిసిన మోస్తరు నుంచి భారీ వర్షాలు స్థానిక ప్రజలకు ఆందోళన కలిగించాయి. గంటలకొద్దీ కురిసిన వర్షంతో బిక్కేరు వాగు పొంగిపొర్లి, బైరాం కుంట చెరువు గట్టు తెగిపోవడంతో భారీగా వరద నీరు పట్టణం, గ్రామాల్లోకి చేరింది. ఈ పరిణామంతో వాగులు, చెరువులు ఉధృతంగా ప్రవహించి పలు ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు పూర్తిగానిలిచిపోయాయి.ప్రత్యేకంగా ఆలేరు పట్టణంలోని 11, 12వ వార్డుల్లోని ఇళ్లు వరద నీటిలో చిక్కుకోవడంతో నివాసులు తీవ్ర ఇబ్బందులు

- తెగిన బైరామ్ కుంట
- పొంగిపొర్లుతున్న బిక్కేరు వాగు
- ఆలేరు, మోటకొండూరు మధ్య వాగులు ఉధృతం
- బహదూర్ పేట, మంతపురి వద్ద ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు
- ప్రజలు ప్రత్యేక మార్గంలో వాహనాల మళ్లింపు
- హుటాహుటిన సంఘటన స్థలికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే
- పరిస్థితిని అధికారులతో కలిసి సమీక్ష
- ప్రత్యామ్నాయ ఏర్పాటల్లో నిమగ్నమైన జిల్లా కలెక్టర్
- 16.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

# నిర్వహణకు నిధులు విడుదల

**(మొదటి పేజీ తరువాయి..)**

సూర్యాపేట జిల్లాలో 747 పాఠశాలలకు రూ.83,47,500 మంజూరయ్యాయి. నల్లగొండ జిల్లాలో 1068 పాఠశాలలకు రూ.1,25,10,000 మంజూరయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాకు 599 పాఠశాలలకు రూ.71,07,500 మంజూరయ్యాయి. ఈ నిధులను ఎస్ఎంసి, అమ్మ ఆదర్శ పాఠశాలల ఖాతాల్లో జమ చేస్తారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలకు నిర్వహణ నిమిత్తం నిధులను కేటాయించారు. ఒకటి నుంచి 30 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ. 10 వేలు, 13 నుండి 100 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ. 25 వేలు, 101 నుండి 250 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ. 50 వేలు, 251 నుంచి వెయ్యిమంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు పాఠశాలలకు రూ. 75 వేలు చొప్పున కేటాయించారు. ఖాతాల్లో జమ చేస్తారు. మూడు మాసాలుగా ఈ నిధులు రాకపోవడంతో ప్రధానోపాధ్యాయులే సొంతంగా ఖర్చు పెట్టుకున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ నిధులతో ప్రయోగ పరికరాల కొనుగోలు, అంతర్జాల చార్జీలు, చాక్ పీసులు, రిజిస్టర్లు, స్టేషనరీ, మైనర్ మరమ్మతులు, బిల్లుల చెల్లింపు తదితర వాటికి వినియోగిస్తారు. నిధుల కేటాయింపుతో ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల నిర్వహణకు ఈ నిధులు ఎంతగానో తోడ్పడనున్నాయి. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. ఈ సంవత్సరం ముందస్తుగానే ప్రత్యేక తరగతులకు శ్రీకారం చుట్టారు. గత సంవత్సరం నవంబర్ మాసంలో ప్రారంభించగా ఈ విద్యా సంవత్సరం సెప్టెంబరు ఒకటవ తేదీన ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. 9,10, తరగతులకు ఈ ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నారు. రోజు సాయంత్రం 4.20 గంటలకు ప్రత్యేక తరగతి ప్రారంభించి 5.20 గంటలకు ముగిస్తున్నారు. డిసెంబర్ నెలాఖరు వరకు ప్రణాళికను రూపొందించి అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులను కొనసాగిస్తున్నారు. జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ లో ఈ తరగతులను నిర్వహిస్తున్నారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి తెలియని విషయాలను తెలియపరచి పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లు నిరంతరము పర్యవేక్షి స్తున్నారు. ఈ తరగతుల్లో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. విద్యార్థుల్లో పరీక్ష భయాన్ని తొలగించేలా చర్యలు తీసుకుంటున్నారు. స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ పరీక్షలు రాసే విధానాన్ని తెలియపరుస్తున్నారు. అవగాహన కల్పిస్తూ సూచనలు చేస్తున్నారు. వార్షిక పరీక్షలకు ఎలా ముందుకు వెళ్లాలో వివరిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 175 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 18 కేజీబీవీలు, 9 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. పదవ తరగతిలో ఏడు సబ్జెక్టులు ఉన్నాయి. ఒక్కొక్క సబ్జెక్టుకు 12 రోజులు కేటాయించారు. ఏడు సబ్జెక్టులకు 84 రోజుల పని దినాలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కో సబ్జెక్టుకు 12 రోజులు కేటాయించారు. ప్రతిరోజు ఇద్దరు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతుల విధుల్లో ఉంటారు. ఇప్పటికే సూర్యాపేట జిల్లాలో మండలాల స్థాయిలో జిల్లా స్థాయిలో టి ఎల్ ఎం మేళాలను నిర్వహించారు. ఈనెల 4న సూర్యాపేటలో జిల్లాస్థాయి టీఎల్ఎం మేళా నిర్వహించి 8 పాఠశాలలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. సబ్జెక్టుల వారీగా ఈ కాంప్లెక్స్ సమావేశాల్లో శిక్షణ ఇస్తున్నారు. విద్యారంగంలో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఒకవైపు ప్రభుత్వం మరోవైపు అధికారులు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

# దంచి కొట్టిన వానలు

**(మొదటి పేజీ తరువాయి..)**

సహాయక చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే వరద ప్రభావిత కుటుంబాలకు తాత్కాలిక వసతి, తాగునీరు, ఆహార పదార్థాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో మాట్లాడారు. కలెక్టర్ హనుమంతరావు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, అవసరమైన చోట సహాయక బృందాలను పంపిణీ చేస్తున్నారు. వాగు వద్ద భారీ కేడ్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు ముమ్మర చర్యలు చేపట్టారు. వరద నీరు బయటకు సులభంగా వెళ్లేందుకు జెసిబి సహాయంతో కాలువలు తీయించే పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే కొంతమంది కుటుంబాలను సురక్షిత ప్రదేశాలకు తరలించగా, మరికొంత మందిని తరలించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇళ్లలోకి వరద నీరు రావడంతో గృహనష్టాలు ఎదురైనా, ఎమ్మెల్యే ప్రత్యక్షంగా వచ్చి పరిస్థితిని సమీక్షించడం ప్రజలకు కొంత భరోసా కలిగించిందని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులు ఆలేరు పట్టణంలో నెలకొనడం విచారకరమని ఎమ్మెల్యే ఐలయ్య తెలిపారు. వరద నీరు బయటకు పోయేందుకు స్థానిక ఎమ్మెల్యే దగ్గరుండి జెసిబి సహాయంతో కాలువల ద్వారా వరద నీరును పంపిస్తున్నారు .యాదాద్రి జిల్లా లో వరదప్రభావం కొనసాగుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నారు. భువనగిరి నుంచి చిట్యాల వైపు వెళ్లే రోడ్డుపై నుంచి వరద ప్రవాహం పొంగి పొర్లుతుండడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇతర మార్గాల నుంచి వాహనాలను పంపిస్తున్నారు. నియోజకవర్గం పరిధిలోని ప్రధాన చెరువులు కుంటలు మత్తలు దునుకుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆత్మకూరు మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పరిస్థితిని తెలుసుకున్నారు. ఆలేరులో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఏ. భాస్కరావు, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డిలో ఆలేరు పట్టణ కేంద్రంలో పర్యటించి పరిస్థితిని తెలుసుకున్నారు. వలిగొండ మూసి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. మోత్కూర్ బిక్కేరు వాగు సైతం వరద ప్రవాహంతో ప్రవహిస్తుంది. గుండాల మండలంలోని మాసానిపల్లి, నూనెగూడెం, తుర్కలశాపురం, మరిపడిగ, గంగపురం తదితర చెరువులు అలుగు పోస్తున్నాయి. నియోజకవర్గం పరిధిలో ప్రధాన రోడ్లన్నీ చిత్తడిగా మారాయిబాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం..

ప్రభుత్వ విప్, బీర్ల ఐలగ్యురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన బాధితుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. హుటాహుటిన గురువారం రాత్రి ఆలేరు పట్టణ కేంద్రంలో బాధితుల కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు సురక్షితమైన ప్రాంతాలకు తరలించేందుకు అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేశారు. భవిష్యత్తులో వరద నీరు ఇళ్లల్లోకి రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకునేలా నివేదికలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇల్లు కోల్పోయిన బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని రెవిన్యూ అధికారులను ఆయన ఆదేశించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

యువత కాజ్ వే దాటడానికి ప్రయత్నం చేయవద్దు అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు కూడా వెళ్లకూడదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలని కోరారు. ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు చెట్ల దగ్గర ఉండకూడదని తెలిపారు. స్థానికులు ఎవరు కూడా వాగు దాటకుండా ఇరువైపుల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని డీసీపీకి ఫోన్ సూచనలు చేశారు. గురువారం మన జిల్లాలో కొన్ని చోట్ల భారీగా వర్షపాతం నమోదయిందని, కొలనుపాకలో కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్ల లోకి వరద నీరు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతుండటంతో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి ప్రభుత్వ యంత్రంగా కూడా సహాయక చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా రెండు రోజులు కూడా



భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పారిశుద్ధం పనులు చేపట్టాలన్నారు. వేడి చేసి వడకట్టి మంచినీటినే తాగాలన్నారు. ఆరోగ్య దృష్టిలో పెట్టుకొని వేడివేడి ఆహార పదార్థాలను తినాలన్నారు. నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండా ఉండేందుకు నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. విష జ్వరాలు, డయేరియా, బారిన పడకుండా ముందస్తుగా హెల్త్ క్యాంపు నిర్వహించాలన్నారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్నాం

## జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**సత్తుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

జిల్లావ్యాప్తంగారైతులకు అవసరమైన ఎరువులను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘాల ద్వారా పంపిణీ చేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య తెలిపారు. సత్తుపల్లి మండలంలోని కిష్టారం, తుంబూరు, గంగారం, ప్రాథమికసహకార పరపతి సంఘాలలో రైతులకు విక్రయిస్తున్న యూరియా ప్రక్రియను ఏడిఏ వి శ్రీనివాస్ రెడ్డి, సీఐ తుమ్మలపల్లి శ్రీహరిల ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య శుక్రవారం పరిశీలించారు. అనంతరం యూరియా అమ్మకాలు విషయం గురించి రైతులతో మాట్లాడి నత్రజని ఎరువులు అవసరం మేరకే వ్యవసాయ అధికారుల సిఫార్సుల మేరకు, కొంత మొత్తంలో నానో యూరియా, నానో డీఏపీలను, పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. కిష్టారం బేతుపల్లి గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు చేస్తున్న పంటలనమోదు ప్రక్రియను అధికారులు తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వై శ్రీనివాసరావు, గంగారం, తుంబూరు, కిష్టారం, సీఈఓ లు వీరాస్వామి, వెంకటరత్నం, వినయ్, విస్తరణ అధికారులు డి నరేష్, ఐ సాయి వాసంతి , కెఆశాజ్యోతి, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సురక్ష ఒకేషనల్ కాలేజీ ఫ్రెషర్స్ డే

**చుంచుపల్లి, సెప్టెంబర్ 12 – ప్రభాతవార్త:**





స్థానిక శ్రీరామా ఫంక్షన్ హాల్లో సురక్ష ఒకేషనల్ కాలేజీ ఫ్రెషర్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు కొత్తగా జాయిన్ అయినటువంటి విద్యార్థులకి షీ టీమ్ ఎస్సై రమాదేవి షీ టీమ్స్ గురించి అవగాహనా కల్పించి ఎవరైనా రాగ్గింగ్, టీజింగ్‌కి పాల్పడితే వెంటనే తెలియచేయాలని వారిపైన కఠిన చర్యలు తీస్కుంటామని తెలియచేసారు. ప్రతీ ఒక్కరు తమ లైఫ్ లో ఒక లక్ష్యంగా పెట్టుకొని దాని దిశగా కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ రమేష్, చైర్మన్ రాము, ప్రిన్సిపాల్ రవి కుమార్, కొత్తగూడెం జూనియర్ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్, ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ విజయకుమారి, ఎస్సీ,ఎస్టీ హాస్టళ్ల వార్డెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు

# సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహించిన కందాల ప్రమీల

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 12**
సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ కామ్రేడ్ కందాల ప్రమీల అధ్యక్షతన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నకరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశం గుడిపాటి ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగినది. ఈ సభకు ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి. హాజరైనారు వారు మాట్లాడుతూ జాతీయ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఇతడు రెండుసార్లు పార్లమెంటులో పశ్చిమ బెంగాల్ నుండి ప్రాతినిధ్యం వహించారు. గొప్ప నాయకుడు అతను జాతీయ అంతర్జాతీయంగా పార్టీ విధానాలపైన దేశ విధానాలపైన దేశ అభివృద్ధి కొరకు దేశంలో ఉన్న కొన్ని పార్టీలను ఏకము చేసి సమన్వయము గా ముందుండి పార్లమెంటులో కొన్ని చట్టాలను తీసుకురావడం జరిగినది. ముఖ్యంగా ఇండియా కూటమికి సారథ్యం వహించినారు. అదేవిధంగా ఈనెల పది నుండి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సిపిఎం పార్టీ



కార్యాలయం నుండి కల్లు రామచంద్రారెడ్డి స్తూపం వరకు సైకిల్ మోటార్ల ర్యాలీతో వెళ్లడం జరిగినది. అక్కడ కలలు రామచంద్రారెడ్డి స్థూపానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటానికి ఈ ప్రాంతంలో పసునూరి వెంకటరెడ్డి. ముసుగు వెంకట్ వెంకట్ రెడ్డి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాయకులు చిన్నతనములోనే ప్రాణాలు అర్పించిన గొప్ప చరిత్ర కలిగిన వ్యక్తులు, ఆ సమయంలో దొరలకు ఎదురొడ్డి భూమికోసం భుక్తి కోసం బానిసల సంకెళ్ల నుండి విముక్తి చేయించిన నాయకులు నెహ్రూ సైన్యం కి మొదట ప్రాణాలు అర్పించిన వ్యక్తి కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ భీమిరెడ్డి, నరసింహా రెడ్డి, ఆరుట్ల, రామ చంద్రారెడ్డి, గొప్ప నాయకులు అని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వ్యస్తులు, జిట్టా నగేష్, మట్టి మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, కట్టంగూర్ కార్యదర్శి పింజర్ల సైదులు, శాలిగౌరారం కార్యదర్శి చలకాని మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు జిట్టా సరోజ, మల్లమ్మ, మహేష్, గంజి, మురళి, చిట్యాల పార్టీ కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, మార్కెట్ పల్లి కార్యదర్శి చింతపల్లి బయన్న, జిల్లా నకిరేకల్ టౌన్ కార్యదర్శి ఒంటిపాక వెంకటేశ్వర్లు, కేతేపల్లి కార్యదర్శి లుర్దు మారయ్య, చిట్యాల టౌన్ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 12, ప్రభాత వార్త:**



నల్గొండ మండలం మేళ్ళ దువ్వపల్లి గ్రామానికి చెందిన జంజిరాల వెంకటేశం తండ్రి నారయ్య వయసు 25 ఏళ్ల జెసిబి డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గురువారం రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో నల్లగొండ నుండి తన స్వగ్రామమైన మేళ్ల దువ్వల పల్లి గ్రామానికి పల్సర్ బైక్ పై వెళుతుండగా గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి కింద పడడంతో తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి తల్లి బిక్షమ్మ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని నల్గొండ రూరల్ ఎస్సై సైదబాబు తెలియజేశారు.

# కమ్యూనిస్టులు ఐక్యతకు ఏ చూరి చేసిన కృషి మరువలేనిది

### ఏచూరికి ఘన నివాళులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 12** అంతర్జాతీయ కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేసిన ఏచూరి ఆశయాలు కొనసాగించడానికి మనందరం పని చేయాలని పిలుపునిచ్చారు సిపిఐ ఎం పార్టీ నాయకులు.తెలుగు నెలపై జన్మించిన సిపిఐ(ఎం) పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న,చెరుకు పెద్దులు మాట్లాడుతూ ఢిల్లీ జేఎన్టీయూ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా,కేంద్ర కమిటీ సభ్యుడిగా పోలిట్ బ్యూరో సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా, దేశంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, అ సంఘటిత రంగ కార్మికులు, మధ్య తరగతి ప్రజల తరపున అనేక



ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారు, అంతర్జాతీయ కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేసిన ఏచూరి ఆశయాలు కొనసాగించడానికి మనందరం పని చేయడమే ఆయనకు మనం ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్,కొప్పు శ్రవణ్,దండు రవి, ఆమనగంటి ఐలయ్య, కట్ట రామచంద్రం,అర్థం శ్రీనివాసు, మిర్యాల రాములు, దండు శంకరయ్య, శంకర్, శాఖ కార్యదర్శులు నాగరాజు, శ్రీను, గోపి, నరేష్ యాదయ్య, మాద గోని సైదులు,బొంగు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ మహాసభ కార్యవర్గం ఎన్నిక

**డిండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త,**



అఖిల భారత యాదవ మహాసభ డిండి మండలం వారి ఆధ్వర్యంలో శుక్రవారం వావిల్కోల్,రుద్రాయి గూడెం, బ్రాహ్మణపల్లి, దాసరి నెమలిపూర్, కందుకూర్గ్రామ శాఖ అధ్యక్షులు వరుసగా వావిల్ కోల్, రుద్రాయిగూడెం ఉమ్మడి గ్రామ అధ్యక్షులుగా కావటి జంగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి దూదిమెట్ల శ్యామ లయ్య యాదవ్, బ్రాహ్మణపల్లి అధ్యక్షులుగా బాతుక మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కుందారపు శ్రీశైలం యాదవ్, దాసరి నెమలిపూర్ అధ్యక్షులుగా ఇప్పలపల్లి శీను యాదవ్, ప్రధాన కార్యదర్శి సీమర్ల రమేష్ యాదవ్, కందుకూరు అధ్యక్షులు గా ఏర్పుల సైదులుయాదవ్, ప్రధాన కార్యదర్శి గా కదారి సత్యనారాయణ యాదవ్ వీరందరిని మండల కమిటీ అధ్యక్షులు బద్దెల శ్రీను యాదవ్ ప్రధాన కార్యదర్శి జక్కుల ఆంజనేయులు యాదవ్, కోశాధికారి గొడుగు రాజు యాదవ్, సలహాదారులు బయ్య మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ రెడ్డి

**డిండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త,** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సందర్భం గా శుక్రవారం డిండి మండల కేంద్రంలో సిపిఐ ఉద్యమ కారులు, అమరులు కృష్ణ శర్మ, ఎలిమినేటి పెద్దయ్య, చింతకుంట్ల వెంకటయ్య, స్మారక స్తూపాల వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర సాయుధ పోరాటానికి రావినారాయణరెడ్డి మద్దుమ్ మొయినొద్దీన్, దొడ్డి కొమురయ్య ల నాయకత్వంలో సాగిన ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,దున్నే వాడికి భూమి కావాలని జాకీర్దారులు జమీందారులకు వ్యతిరేకంగా ప్రజల్ని విముక్తి చేయడం జరిగింద న్నారు. సెప్టెంబర్ 17 పేరుతో బిజెపి అమరవీరులను స్మరించుకోవడం సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 17 వరకు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉన్నదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై కక్షగట్టి రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను ఇవ్వకుండా మోసం చేస్తుందని ఆరోపించారు. దీని మూలాన వ్యాపారస్తులు కూడా యూరియాను కృత్రిమ కొరతగా సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతుల వ్యవసాయానికి సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 10 వ,తేదీన



నల్లగొండ లో జరిగే సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనొద్దీన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొద్దుపల్లి వెంకటరమణ, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్ రెడ్డి, బొల్లె శైలేష్, మండల కార్యవర్గ సభ్యులు నూనె వెంకటేశ్వర్లు, కేశవులు, సోమిడి శ్రీనయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, సిపిఐ శాఖ కార్యదర్శులు దుబ్బ లక్ష్మ రెడ్డి, వంకేశ్వరం చక్రి,తుమ్మల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లింగమయ్య, అజయ్ శర్మ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ఏ ఐ వై ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్,జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం

### – ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** నిత్యం ధ్యానం, యోగా



చేయడం వల్ల మానసిక రుగ్మతలు దూరమవుతాయని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్, నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు పేర్కొన్నారు. శుక్రవారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని బాలుర బీసీ వసతి గృహంలో ఆయన ప్రత్యేక యోగాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆసనాలు వేయించి, ధ్యానం చేయించారు. నిత్యం పుస్తకాలు చదవడం, రాయడం వల్ల విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వడంతో పాటు, కొన్ని సందర్భాల్లో అలిసిపోతున్నారని, దీన్ని నివారించేందుకు ధ్యానం చక్కగా ఉపయోగపడుతుందని వివరించారు. ప్రతిరోజూ యోగా, మెడిటేషన్ సాధనతో శారీరకంగా, మానసికంగా బలంగా మారి చదువుపై ఆసక్తితో పాటు ఏకాగ్రత పెరుగుతుందని చెప్పారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు విద్యార్థులతో వామప్, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం చేయించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కంభంపాటి ప్రసాద్, వాలంటీర్లు బోయ స్వామి, పల్లపు శివ, మేడ బోయిన శ్రీను, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకునికి నివాళులర్పించిన చిరుమర్తి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 12** ఇటీవలి మృతి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల రాములు కు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం ఆయన దశదినకర్మ హాజరై రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భైరెడ్డి కరుణాకర్ రెడ్డి. యానాల అశోక్ రెడ్డి. దుబ్బాక శ్రీధర్. తిరుపతి స్వామి. లింగాల యాదయ్య. మంద సుధాకర్. బొబ్బిలి దేవేందర్. మరియు



పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోండ్రియాల సొసైటీ చైర్మన్ గా బుర్ర నర్సింహారెడ్డి ఎన్నిక

**అనంతగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గొండ్రియాల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన బుర్ర నరసింహా రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన చేత సీఈవో రమేష్ సంతకాలు తీసుకున్నారు.గొండ్రియాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ను తొలగిస్తూ నూతన చైర్మన్ గా బుర్ర నరసింహా రెడ్డినీ నియమిస్తూ జిల్లా సొసైటీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.చైర్మన్ గా ఎంపికైన బుర్ర నరసింహారెడ్డి కి కష్టపడి పనిచేసిన వ్యక్తిగా మండలంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ తనదైన శైలిలో చురుకైన పాత్ర వహించారు.రెండు పర్యాయాలు సొసైటీ చైర్మన్ గా వ్యవహరిస్తూ 25 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో సొసైటీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తిని చైర్మన్ గా తీసుకోవడం పట్ల డైరెక్టర్లతోపాటు పలువురు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గొండ్రియాల సొసైటీ చైర్మన్ గా మూడోసారి అవకాశాన్ని కల్పించిన మంత్రి



ఉత్తంకుమార్‌రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధికారులు నాపై ఉంచిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకుంటూ సొసైటీ అభ్యున్నతకు కృషి చేస్తానని అన్నారు.రైతుల పట్ల సత్ప్రవర్తనతో సొసైటీని ముందుకు తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు వడకొప్పుల పూర్ణయ్య,నెల్లూరి వెంకటప్పయ్య, ఏలూరు నాగయ్య,నెల్లూరి నరసింహారావు, చుంచు లక్ష్మి, మాగి యాకోబు,బట్టా కొండల్ రావు,బానోతు రాము,పాలపాటి యేసోబు,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు రాజీలేని పోరు

**నడిగూడెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



తెలంగాణ వీర పుత్రుడు కామ్రేడ్ గట్టు గోపాల కృష్ణయ్య చేసిన పోరాటాలు కరివిరాల గ్రామం చరిత్రలో నిలిచిపోయిందని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.శుక్రవారం నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గట్టు గోపాల కృష్ణయ్య స్థూపం వద్ద సీనియర్ కామ్రేడ్ పుచ్చ అంజయ్య జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన గట్టు గోపాలకృష్ణయ్య పేద రైతులు హరిజనుల హక్కుల కోసం జమీందారు, జాగిరుదారులు నైజాం సర్కారు, బ్రిటీష్ సైన్యం మీద పోరాటం చేసి రహస్య జీవితం గడుపుతూ తెలంగాణ సాయుధ పోరాటాల్లో పాల్గొంటున్న సమయంలో 1948 జనవరి 22వ తారీఖున నైజాం సర్కారు, బ్రిటిష్ సైన్యాలు కలిసి అత్యంత కిరాతకంగా కాల్చి చంపి ఆయన మృతదేహాన్ని కుటుంబానికి కూడా అప్పగించలేదని అన్నారు.గొప్ప విప్లవకారున్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమ సమాజ మార్గంలో పాల్గొనాలని అన్నారు.అనంతరం కామ్రేడ్ సీతారమ్ ఏచూరికి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుల ఎస్కే మస్తాన్ సంపత్ పిచ్చయ్య, శాఖా కార్యదర్శి కేస గాని భద్రయ్య, పుచ్చ అంజయ్య, గార్లపాటి వెంకట్ రెడ్డి ,చింతకుంట్ల వెంకటరెడ్డి, పిచ్చయ్య రణబోతు రాంరెడ్డి,బొల్లం పుల్లయ్య,మిడిదొడ్డి గురవయ్య,బెల్లంకొండ శంకర్, గుమ్మడిదల సత్యం, చింతలపాటి బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు .




## సహజసిద్ద పద్ధతులతో చీడ, పీడల నివారణ

**నడిగూడెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



సహజ సిద్ద పద్దతులతో చీడ, పీడల నివారించవచ్చని సిరి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) తెలిపారు.శుక్రవారం స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రలో భాగంగా చాకిరాల లో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు.ప్రస్తుతం వాతావరణం తేమతో చల్లగా ఉండడంతో వరిలో పలు రకాల పురుగులు, తెగుళ్ల ఆశిస్తున్నాయన్నారు.వాటి నివారణకు రసాయన పురుగు మందులు వాడకుండా అందుబాటులో ఉన్న నీమస్త్రం, వేపఆకు, తూటికాడ,కాషాయలు వాడి సమర్థవంతంగా నివారించవచన్నారు.అలాగే నేల సారం పెరగాలంటే జీవామృతం వాడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు.భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మాతంగి స్వామిబాబు,కన్నీబోయిన రామారావు,రాజుల కృష్ణమూర్తి, గంటెపంగు రవి, మిట్టగనుపుల పెద్ద యేసు పాల్గొన్నారు.

## కోదాడకు ఎక్కువ యూరియా వచ్చే విధంగా కృషి చేయాలి

**కోదాడ,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



కోదాడ నియోజకవర్గంలో అధిక శాతం రైతులు వరి పంట పండిస్తున్నందున యూరియా ఎక్కువగా సరఫరా అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు వ్యవసాయ అధికారులను కోరారు.శుక్రవారం స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఫెర్టిలైజర్ డీలర్లుతో సమావేశమై యూరియా కొరత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల చర్చించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొంతమంది నాయకులు యూరియాను డైవర్ట్ చేసి అక్రమ పద్ధతిలో తరలించుకుపోతున్నారని,సూర్యాపేట జిల్లాకు తక్కువగా సరఫరా అవుతున్నదని, జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని అందరికీ సమానంగా పంపిణీ అయ్యే విధంగా చూడాలని కోరారు.డీలర్లు కూడా లాభా పేక్ష లేకుండా ప్రస్తుత తరుణంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి,ఏవో రజని,అఖిలపక్ష నాయకులు వరప్రసాద్‌రెడ్డి,కనగాల నారాయణ,ఓరుగంటి ప్రభాకర్, వెల్లువోలు చిట్టిబాబు,రాధాకృష్ణ డీలర్ల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## వేగంగా విస్తరిస్తున్న కమ్యూనిజం

**నడిగూడెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



ప్రపంచ మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంతో పాటుగా కరివిరాల,వేణుగోపాలపురం, వల్లాపురం, రత్నవరం గ్రామాలలో అఖిలభారత మాజీ సిపిఎం కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటివర్ధంతి సందర్భంగా నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కమ్యూనిజం ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తుందని అన్నారు.భవిష్యత్తు కమ్యూనిజం దే అన్నారు.దేశంలో పెరిగిపోతున్న కుల మత విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే సీతారాంకి ఇచ్చే నిజమైన నివాళి అనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లం కొండ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు మల్లెల ఎంకన్న, ఎస్కే మస్తాన్, ఎస్కే లతి బాబు, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, రేఖ తిరపయ్య, పి హనీఫ్, ఎస్కే సైదా హుస్సేన్, కేశగాని భద్రయ్య, సంపతి పిచ్చయ్య, రెంటాల శ్రీను, కొరట్ల ప్రసాద్, మల్లెల కళ్యాణ్, సిలికేస్ నరసయ్య, శ్రీరాముల వీరయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ తీరుతో రైతులకు తీరని నష్టం

**కోదాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ ప్రభుత్వాన్ని విమర్శించారు.శుక్రవారం స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ఎదుట కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు.రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమ్యా గోచరంగా మారిందని,సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బిజెపి పక్షాన రైతులతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు.ఈ ధర్నాలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు,రామారావు,రాధాకృష్ణ, సత్యనారాయణ,నాగేంద్రచారి, వరప్రసాద్, లక్ష్మయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బెల్టులు, టైలుపంపిణీ

**నేరేడుచర్ల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

నేరేడుచర్ల లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి విద్యార్థులకు బెల్ట్ లు, టైలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని సక్రమంగా విద్యను అభ్యసించాలని సూచించారు.ఈ కార్యక్రమములో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్లా వెంకటేశ్వర రావు,ఉపాధ్యాయులు అన్నపూర్ణ, అనసూర్య ,విజయ బూదేమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



బెల్టులు టైలు పంపిణీ చేస్తున్న మండల విద్యాధికారి

## యూరియా సరఫరాలో విఫలమైన ప్రభుత్వం

**నడిగూడెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని నడిగూడెం గ్రామ శాఖ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ అన్నారు. టిఆర్ఎస్ హయాంలో ఎన్నడూ యూరియా కొరత లేదని పేర్కొన్నారు. రైతులకు సకాలంలో సరిపడా యూరియా అందజేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహకార సంఘాల ముందు వేకువ జామున రైతులు క్యూ కడుతున్నారు అన్నారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ విషయం లో చొరవ తీసుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా యూరియా అందే విధంగా చూడాలన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో రైతులు ఏ రోజు కూడా యూరియా కోసం ఇబ్బంది పడలేదన్నారు. సరిపడా అందించకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.




# యూరియా కొరకు పోటెత్తిన రైతులు

*త్రిపురారం. ప్రభాతవార్త:*

యూరి యా కష్టాలు రైతులకు ఇప్పట్లో తీరేలా లేదు. పంపిణీ కేంద్రాల్లో పనులు మానుకొని రాత్రి సైతం నిద్రలు చేసి అన్న పానీయాలు మానుకొని యూరియో రామచంద్ర అంటూ రైతులు యూరియా కోసం అగచాట్లు పడుతున్నారు. కొంతమంది రైతులు వేకువజామునే యూరియా కోసం క్యూ లైన్ లో బారులు తీరి కునికి పాట్లు పడుతున్నారు. మండల కేంద్ర అయిదు రోజులుగా యూరియా సరఫరా లేకపోవడంతో గురువారంరాత్రి యూరియా వచ్చిందన్న సమాచారంతో గతంలో ఇచ్చిన టోకెన్లతోనే శుక్రవారం ఉదయం ఐదు గంటల నుండి స్థానిక సహకార కేంద్రం వద్ద రైతులు యూరియా కొరకు బారులు తీరారు. అదేవిధంగా స్థానిక రైతు వేదిక వద్ద టోకెన్లు జారీ చేస్తున్నారన్న సమాచారంతో రైతులు వందలాది






మంది ఆడ మగ తేడా లేకుండా వరుసలో నిలబడి పోలీసుల పహారా లో అధికారులఅందిస్తున్న టోకెన్ల కొరకు ఆత్రుతతో ఎగబడ్డారు. మండల కేంద్రానికి 40 టన్నులు, పెద్దదేవులపల్లి, బాబా సాయిపేట సొసైటీలకు 20 టన్నుల చొప్పున యూరియా సరఫరా కావడంతో టోకెన్ విధానం వ్యవసాయ, సహకార శాఖ అధికారులు రైతులకు రెండు బస్తాలు చొప్పున యూరియా పంపిణి చర్యలు చేపట్టారు. యూరియా సరఫరా పట్ల రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని వరుసగా యూరియా వ్యాగిన్లు వస్తున్న రైతులకు అవసరమైన యూ రియా లభిస్తుందని అధికారులు తెలుపడం కొ స మెరుపు. రిటైల్ షాపులకు కేటాయించిన యూరియా పంపిణీలో పారదర్శకత, పర్యవేక్షణ లోపించడంతో అది కాస్త పక్క దారి పడుతుందన్న ఆరోపణలు వినపడుతున్నాయి.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం

*నాగార్జున సాగర్ ప్రభాతవార్త. సెప్టెంబర్12*

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు కొనసాగుతుంది, శుక్రవారం సాయంత్రానికి ప్రాజెక్ట్ అధికారులు 8 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర తెరిచి, నీటిని దిగకు విడుదల చేస్తున్నారు, ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 117,240, క్యూసెక్కుల వరద నీరు కొనసాగుతుంది, ప్రాజెక్టు ఎనిమిది క్రస్ట్ గేట్ల ద్వారా 64,720, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు, జూలై 27 న ప్రాజెక్టు గేట్లను ప్రారంభించారు, ఆగస్టు 7న రెండవసారి విడుదల చేశారు, మూడోసారి సెప్టెంబర్ 6 న నీటిని విడుదల చేశారు, సెప్టెంబర్ 12న మరోసారి ప్రాజెక్టు 8 గేట్లను తెరవడంతో ప్రాజెక్టుకు జలకల సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులు కాగా ప్రస్తుతం 589.90 అడుగులుగా ఉంది ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నిటి సామర్థం 312.0450 కాగా ప్రస్తుతం నీటి సామర్థం 311.7462ఉంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,495, క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా, 10,000, క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 6,325, క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా2,400క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు గా కొనసాగుతుంది. ప్రాజెక్టు



నుంచి దిగువకు117,240 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు నాలుగవసారి జలకల సంభవించుకుంది తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాల నేపథ్యంలో, ప్రాజెక్టుకు మరింత వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని ప్రాజెక్ట్ అధికారులు వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులు త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలి

*పెద్దవూర, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ ఎంపీడీఓ ఉమాదేవి అన్నారు. శుక్రవారం బట్టుగూడం గ్రామపంచాయతీ జంగాల కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిని ఆమె పరిశీలించారు. మండలం లో 566 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. వీటిలో 114 బేస్మెంట్స్ నిర్మాణం పూర్తి చేశారు. వీరందరికీ బేస్మెంట్ నిర్మాణం చేసిన వారం రోజులలో వెంటవెంటనే వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ కావడం జరుగుతుందన్నారు. కావున అందరు లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. . ప్రతి లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి బేస్మెంట్ అనంతరం ఫోటో క్యాప్చర్ చేయబడుతుందని తెలిపారు. తదుపరి హౌసింగ్ ఏఈ ఫోటో క్యాప్చర్ చేస్తారని తెలిపారు. అదేవిధంగా లబ్ధిదారు వారి ఫోన్లో యాప్ ద్వారా స్వయంగా బేస్మెంట్ ఫోటో క్యాప్చర్ చేసే అవకాశం కూడా ఉన్నదని తెలిపారు. కావున అందరూ లబ్ధిదారులు వారి యొక్క ఇందిరమ్మ ఇంటి నిర్మాణములను త్వరితగతిన పూర్తి చేసుకోవాల్సినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీ నాగిరెడ్డి నాగిరెడ్డి, ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపట్టాలి

*త్రిపురారం.ప్రభాతవార్త:*



భారత కమ్యూనిస్టు( మార్క్సిస్ట్ ) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత సీతారాం ఏ చూరి స్ఫూర్తితో ప్రజా సమస్యల కొరకు ప్రజా భాగస్వామ్యంతో ప్రజాక్షేత్రంలో ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి దైద శీను అన్నారు. సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా అండలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని, పేద ప్రజలకు అండ ఎర్రజెండా అని దాని కింద నే ప్రజా పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొప్పు వెంకన్న, మండల కమిటీ సభ్యులు చందనబోయిన రామచంద్రు, అంజయ్య, వీరారెడ్డి, జానీ, కోటయ్య, లింగమ్మ, భారతమ్మ, నవనీత, మధు, వెంకయ్య తదితరులున్నారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు

*నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్12*



మండలంలోని వెనిగండ్ల ప్రాథమిక సహకార సంఘం సొసైటీ ద్వారా రైతులు యూరియా కోసం శుక్రవారం తెల్లవారుజామున ఐదు గంటలకే సహకార సంఘం చేరుకుని క్యు కట్టారు. కొద్ది రోజులుగా యూరియా తో నానా అవస్థలు పడుతున్నారు. పంటకు కావలసింది యూరియా కొరత తీవ్రంగా ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిడమనూరులో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు మూకుమ్మడిగా వర్షంలోనే ధర్నా చేశారు. ఏది ఏమైనా యూరియా కొరత రైతులను ఇండ్లలో ఉండకుండా చేస్తుందన డం లో సందేహం లేదు. యూరియా రైతులకు సరిపోయేంత అందుతుందా లేక పరిస్థితులు ఇలాగే కొనసాగుతాయా రైతుల్లో కనిపిస్తుంది. ఏది ఏమైనా వర్షుడు కరుణించి వాతావరణం అనుకూలించి పంటలు ఏపిగా పెరుగుతున్న వేళ హఠాత్తుగా రైతులను కలిసి వేస్తుంది . ఇకనైనా అధికారులు స్పందించి చాలినంత యూరియా రైతులకు అందించాలని యావత్ రైతాంగం కోరుతుంది.

## సీతారాం ఏచూరి కి ప్రథమ వర్ధంతి నివాళి

*ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 12:*

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ తిరుమలగిరి సాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి కి నివాళులర్పించడం జరిగింది. పార్టీ కార్య దర్శి రవి మాట్లాడుతూ సీతారాం నిర్యాణమై అప్పుడే సంవత్సరం అయింది దేశ రాజకీయ రంగంలో ఆయన లేని వెలితి స్పష్టంగా కనిపి స్తున్నది భారత రాజ్యాంగ మౌలిక విలువలైన ప్రజాస్వామ్యం లౌకికవాదం ఫెడరలిజం సామాజిక న్యాయం సమానత్వం సోషల్జంపై. ఆర్ఎస్ఎస్ దాని పనుపున నడుస్తున్న బిజెపి కేంద్ర సర్కార్ తీవ్రమైన దాడి చేస్తున్న తరుణంలో దాని ఎదిరించి పోరాడే శక్తులను ఐక్యపరిచి ముందు తీసుకు పోవడంలో ఏచూరి సీతారాం కృషి అసమానమైనది ఇప్పుడు ఆయన మన మధ్య లేకపోయినా ఆ వరవాడిని మరింత పటిష్టంగా ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది సోషలిజం కోసం జరిగే పోరాటంలో లౌకిక విలువలను కాపాడుకోవడం ఒక ముఖ్య భాగం అని నమ్మి జీవితాం తం కృషి చేసిన సీతారాం కి ఆ కృషిని కొనసాగించడమే మన అర్పించగల నివాళి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చాంద్బాషా జగదీష్ ఎస్ ఎఫ్ ఐ తిరుమలగిరి పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని టౌన్ ఫీడర్ నందు 11 కేవీ లైన్ మరమత్తు పనులు జరుగుతున్నందున ఈనెల 13న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్న ట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదలచేస్తూ ఆ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు విద్యుత్ సిబ్బంది, అధికారులకు సహకరించాలన్నారు.

## సాదాబైనామా క్రమబద్ధికరణ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12:*



సాదాబైనామా క్రమబద్ధికరణ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నారు. ఇటీవల సాదా బైనామా క్రమబద్ధికరణ కై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ శుక్రవారం హాలియా పట్టణంలోని తన నివాసం లో మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండు ఏండ్లు గడవకముందే 2023 అసెంబ్లీ ఎన్నికల కి ముందు ఇచ్చిన హామీలని ఒకటోకటిగా నెరవేర్చుతూ ప్రజల పట్ల ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధిని నిలబెట్టుకొంది అని అన్నారు. సాదా బైనామా క్రమబద్ధికరణకై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోర్ 2025 భూభారతి చట్టాన్ని తీసుకోచ్చి సెక్షన్ 6, సబ్ సెక్షన్ 1 ద్వారా దరఖాస్తులు క్రమబద్ధీకరణ అవకాశం కల్పించింది అని అన్నారు. గత ప్రభుత్వం సాదాబైనామా క్రమ బద్ధికరణ కి తీసుకోచ్చిన ఆర్ వో ఆర్ చట్టం 2020 చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాల తో మధ్యలోనే నిలిచిపోయింది అని తెలిపారు. ఈ సాదా బైనామా క్రమబద్ధికరణ కార్యక్రమం ద్వారా రాష్టం లోని దాదాపు 9 లక్షల 80 వేయిల మంది చిన్న సన్నకారు రైతులకి లబ్ది చేకూర్చుతుంది అని సంతోషం వ్యక్తం చేశారు. ఇంతటి బృహతకర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొన్ని లక్షల మంది కళ్ళల్లో ఆనందానికి కారణమైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చిన్న సన్నకారు రైతుల తరుపున ధన్యవాదములు తెలియజేశారు.

## రే బీస్ వ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహన

*త్రిపురారం. ప్రభాతవార్త:*



సాధు జంతువులు గీరిన, కరిచిన వెంటనే రేబిస్ సోకే ప్రమాదం ఉందని దాని నివారణకు వెంటనే టీకాలు వేయించుకోవాలని అంజన పల్లి పశువైద్యాధికారి డాక్టర్ సంకల మద్ది శశికళ అన్నారు. రెడ్డిస్ వ్యాధి నివారణ పై విద్యార్థుల కు ఒక అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మాటూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాధు జంతువుల కుక్కలు, కోతులు, నక్కలు, పిల్లులు ఇతర వివిధ రకాల జంతువుల వల్ల రేబి స్ వ్యాధి వస్తుందని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసు, ఉపాధ్యాయులు దారం పండరి, పంచాయతీ కార్యదర్శి రజీయా సుల్తానా, విద్యార్థులు తదితరులున్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## పాలకుడిలాకాదు...సేవకుడిలా ప్రజలకోసం పనిచేస్తా :ఎమ్మెల్యే బాలునాయక్





*చింతపల్లి,12సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ప్రతి గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపించడమే ప్రజా పాలన ప్రధాన లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మార్నింగ్‌వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా ఆయన వివిద కాలనీలలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతోకలిసి పర్యటించి గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించారు.ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో తెలుసుకుంటూ,ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జనహితయాత్రను కొనసాగించారు.అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజల వినతులను స్వీకరించి,కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు, ఈసందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ప్రజల ప్రేమ సహకారంతో ప్రజా ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లబ్దిదారులను అధికారులుకానీ, ప్రజాప్రతి నిధులుకానీ డబ్బులుఅడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని,అలా ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా తనకు ఫోన్ చేయాలని తెలిపారు.గత బిఆర్ఎస్ పాలనలో రూ.8లక్షల కోట్ల అప్పు చేశారని,ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు.అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లలా ముందుకెళుతోందన్నారు.ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీలకు పెద్దపీట వేసిందన్నారు.ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలుమాత్రమే సరిపోవని,సామాజిక రుగ్మతలను రూపిమాపినప్పుడే నవ సమాజం నిర్మితమవుతుందని ఉద్బోదించారు.కార్పొరేట్ చదువులకు,కార్పొరేట్ వైద్యానికి ఆడంబరాలకుపోయి చాలామంది అప్పులపాలవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 10లక్షల సిఆర్ఆర్(ఎస్‌సిపి) నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆన శంకుస్థాయన చేశారు.దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చినహామీలను అమలు చేస్తూ ,ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం మా ప్రధాన లక్ష్యమని,ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి,ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలనేది తన సంకల్పమన్నారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజల నమ్మకానికి తగినవిదంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,డిసిఇస అధ్యక్షుడు ఎరుకల వెంకటయ్యగౌడ్,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్,మాజీ జెడ్పీటిసి హరినాయక్; యాదిగౌడ్, కాయితి జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సలీం, నల్లవెల్లి సదానందం, నర్సిరెడ్డి, క్షత్రజ్ఞ రాజు,గోవింద్ రవి,గోవిందు గిరి,మాస భాస్కర్,సిద్దిక్‌బాబా,జహంగీర్,రియాజ్ గుణమోని కొండలుయాదవ్,నల్లవెల్లి నరసింహ, కాసారపు శ్రీను,ఎల్లేంకి రాధాకృష్ణ,ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే బాలునాయక్‌ను సన్మానించిన చెన్నయ్య



*చింతపల్లి,12సెప్టెంబర్,ప్రభాతవార్త:*

దేవరకొండ నియోజకవర్గంలో ప్రజా సమస్యల మీద గత కొన్ని రోజులగా కొనసాగుతున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మార్నింగ్‌వాక్ విత్ పీపుల్ అనే కార్యక్రమం శుక్రవారం నాటికి చింతపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న మార్నింగ్‌వాక్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్‌ను, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరిని తెలంగాణ మలిదశ ఉధ్యమ నాయకుడు,న్యాయవాది బావండ్లపల్లి చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మార్నింగ్‌వాక్ విత్ పీపుల్ గొప్ప కార్యక్రమంగా పేర్కొంటూ ప్రజలవద్దకు పాలన అనే దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలను ప్రశంసిస్తూ ఎమ్మెల్యే బాలునాయక్,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ధనుంజయ నాయుడు కి సన్మానం

*గరిడేపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన ధూళిపాళ ధనుంజయ నాయుడుని గరిడేపల్లి లో శుక్రవారంమండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కడియాల అప్పయ్య కందుల వెంకన్న కాలం సైదులు తాళ్లూరు విజయ్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధనుంజయ నాయుడు మాట్లాడుతూ పార్టీ 100వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టుల పునరేకీకరణ జరుగుతున్న నేపథ్యంలో దేశంలో కులం మతం లాంటి అసమానతలను రెచ్చగొట్టి మతం పేరుతో రాజకీయం చేసుకుంటూ దేశాన్ని ముక్కలు చేసేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని ఒకపక్క ఓట్ల చోరీ చేస్తూ, మరోపక్క వ్యవసాయని ధ్వంసం చేసేందుకు గత సంవత్సరం మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతాంగం నడ్డి విరిచేందుకు ప్రయత్నించారని ఈరోజు యూరియా కొరత సృష్టించి రైతాంగానికి అవసరమైన యూరియా సరఫరా చేయలేక కేంద్ర ప్రభుత్వం



చేతులెత్తేసిందని ఆరోపించారు, ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టులపై మరింత బాధ్యత పెరిగిందని క్షేత్రస్థాయిలో పార్టీని విస్తరింపజేసి ప్రజాసంఘాల నిర్మాణం చేసి కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తేవాల్సి న బాధ్యత అందరిపై ఉన్నదని సూచించారు, తనని సన్మానించిన మున్నూరు కాపుసంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు,

## ఏచూరి సీతారామ్‌కు ఘన నివాళులు



*నాంపల్లి,12సెప్టెంబర్,ప్రభాతవార్త:*

సిపిఎం పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి,ప్రముఖ మేధావి ఏచూరి సీతారామ్ ప్రథమ వర్ధంతిసభ శుక్రవారం నాంపల్లి మండలకేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.మండల సిపిఎం కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో సోషలిజంకోసం నమ్మిన సిద్ధాంతంకోసం జీవితాంతం కట్టుబడిన మహానేత ఏచూరి అన్నారు. పార్లమెంటులో,ప్రజా సమస్యలపై పోరాడిన యోధుడు,మతోన్మాదంపై రాజ్యంగ పరిరక్షణకోసం అలుపెరగని పోరాటం చేసిన నేత అని కొనియాడారు.ప్రజా సమస్యల పరిష్కారంకోసం,శ్రామిక రాజ్యసాధనకోసం పోరాటం చేయడమే ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాసిపాక ముత్తిలింగం,కొమ్ము లక్ష్మయ్య,వట్టికోటి చంద్రమౌళి,ఇరిగి వెంకటయ్య, పెరుమాళ్ల రాంబాబు,మహేష్,ప్రభాకర్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :*

సిపిఎం జాతీయ నాయకుడు దివంగత సీతారాం ఏచూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్క సిపిఎం నాయకుడు కృషి చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లి వెంకటరెడ్డి అన్నారు. సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సిపిఎం కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ ఏచూరి విద్యార్థి దశ నుంచే ఉద్యమాలకు నాయ కత్వం వహించారని గుర్తు చేశారు. ఢిల్లీ జేఎన్‌యూలో ఎమర్జెన్సీ కాలంలో ఇందిరా గాం ధీ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో కలిసి పోరాడారని గుర్తు చేశారు. దివంగత సీతారాం ఏచూరి కృషి వల్ల దేశంలో 28 పార్టీలు ఒకే కూట మిగా ఏర్పడటం జరిగిందన్నా రు. సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన



నివాళి గా పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్ నాయ కులు శీలం శ్రీను,చిన్నం వీరమ ల్లు ఎలుక సోమయ్య గౌడ్, పాశం వెంకట నారాయణ, రేపాకుల వెంకన్న రేపాకుల వీర స్వామి, పాశం వీరబాబు, మీసాల వీర బాబు బానోతు వెంకటేశ్వర్ నాయక్, పంగా వెంకటీ టి,దుగ్గి వేణు,శీలం సావిత్రి, తురక మట్టమ్మ,గోనెల వెంకట మ్మ, ముసిని షంభయ్య, రామాల అనిల్, దుగ్గి సాయి, పంగా కృష్ణ,వినోద్, తురక విజయ్, చింతకాయల సీతయ్య, తాటి కొండ కిషోర్ కుమార్, చింత కాయల పర్వతాలు, కస్తాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో ఆరు మూగ జీవాలు మృతి

*.హుజూర్ నగర్ రూరల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

..వీధి కుక్కల దాడిలో ఆరు మూగ జీవాలు (గొర్రెపోతులు) మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు కీత గురు లింగం తెలిపిన వివరాల ప్రకారం తన ఇంటిలోని పశువుల పాకలో కట్టివేసిన గొర్రెల మందపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయని, ఈ దాడిలో ఆరు గొర్రెపోతులు మృతి చెందాయని, మరికొన్ని గొర్రెపోతులకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. చనిపోయిన గొర్రెపోతుల విలువ సుమారు లక్ష యాభై వేలు ఉంటుందని పేర్కొన్నారు. గొర్రెల పెంపకం తోనే జీవనం సాగిస్తున్నానని ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఇది ఇలా ఉంటే గ్రామంలో వీది కుక్కలు ఎక్కువగా ఉన్నాయని స్కూల్ కి వెళ్లే విద్యార్థులను ,పాదాచారులను, వాహనదారుల పై దాడి చేస్తున్నాయని వెంటనే సంబంధిత అధికారులు కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఓటర్ జాబితాలో లోపాలు సరిదిద్దే దిశగా కాంగ్రెస్ ఉద్యమం

### బొంగోనిచెర్వులో యువజన కాంగ్రెస్ ఇంటింటా ఓటర్ గుర్తింపు కార్యక్రమం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** చిట్యాల మండలం బొంగోనిచెర్వు గ్రామంలోని పోలింగ్ బూత్ నెం 76 పరిధిలో నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ఓటర్ గుర్తింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్ల జాబితా పరిశీలన, లోపాలను గుర్తిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్టుల్లో డుప్లికేట్ పేర్లు చేర్చడం, నిజమైన ఓటర్ల పేర్లు తొలగించడం, బోగస్ ఓటర్లను నమోదు చేయడం ప్రజా స్వామ్యాన్ని దెబ్బతీస్తున్నాయని అన్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ, ఎన్నికల వ్యవస్థను మలినం చేస్తోందని మండిపడ్డారు. ఓటు హక్కు అంటే కేవలం ఓటు వేయడం మాత్రమే కాదు, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రధాన ఆయుధం అని వ్యాఖ్యానించారు. ప్రజలు నిరక్ష్యంల్ల చేస్తే అవినీతి శక్తులు ప్రజాస్వామ్యాన్ని కబళిస్తాయని హెచ్చరించారు. ఓట్ చోరీ అంటే ప్రజాస్వామ్య దోపిడి, ప్రజల స్వరాన్ని దొంగిలించడం అని, ప్రతి



ఓటరు అప్రమత్తంగా ఉండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సందేశాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు భవిష్యత్తులో ఓట్ చోరీని అరికట్టడంలో ఎల్లప్పుడూ ముందుంటామని, బీజేపీ, బీఆర్ఎస్ వంటి ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను ఎదుర్కొంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కందాటి మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు అంశల శ్రవణ్ కుమార్, అందె చందుయాదవ్, జక్కలి రాజు యాదవ్ పాల్గొన్నారు.


## కబ్జాకు గురైన విద్యుత్ స్తంభం నిబంధనలు పట్టించుకోని అధికారులు

### విద్యుత్ అధికారులు మున్సిపాలిటీ అధికారులు చేతులు దులుపుకున్న వైనం...!!

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 12**



నల్గొండ జిల్లా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ లో ఎస్బిఐ బ్యాంక్ పక్క సందులో ఒక బిల్డర్ నియమ, నిబంధనలు పాటించకుండా అక్రమంగా బిల్డింగ్ నిర్మాణం చేపట్టాడు. నిర్మాణం చేపట్టిన క్రమంలో రోడ్డుకు సెట్‌బ్యాక్ ఇవ్వకుండా విద్యుత్ స్తంభాన్ని, మున్సిపాలిటీ డ్రైనేజీలను కబ్జా చేశాడు. 20 ఫీట్ల వీధి కేవలం 10 ఫీట్లకే పరిమితమైంది. గత నాలుగేళ్లుగా స్థానికులుపలుమార్లు సమస్యను ప్రస్తావించినా, మున్సిపాలిటీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు చూసి చూడనట్టుగా చేతులు దులుపుకొని వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా 10 కమర్షియల్ షట్టర్లు కట్టి విక్రయించగా, తక్కువ రేటుకు దొరుకుతున్నాయనే కారణంతో వినియోగదారులు వాటిని కొనుగోలు చేసి నివసిస్తున్నారు. ఇటు ఇరుకైన మడిగలను కొనుగోలు చేయడంతో ఏదైనా



అగ్ని ప్రమాదం జరిగినట్లయితే అగ్నిమాపక వాహనము వెళ్లలేని పరిస్థితి ఉన్నది అగ్ని ప్రమాదం సంభవిస్తే భారీ నష్టం జరిగే అవకాశం ఉన్నందున దీన్ని తక్షణమే అధికారులు స్పందించి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పుడు వర్షాకాలం ప్రారంభమవడంతో విద్యుత్ స్తంభం కబ్జా కారణంగా షార్ట్‌సర్క్యూట్ లేదా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించడం కోసం గతంలో ఆర్టీఐ ద్వారా సమాచారం కోరినా, మున్సిపాలిటీ అధికారులు ఎలాంటి సమాధానం ఇవ్వలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నకిరేకల్ పట్టణ ప్రజలు ఇప్పుడు అధికారులను తక్షణమే స్పందించి, బిల్డర్ కబ్జా నుంచి విద్యుత్ స్తంభాన్ని, డ్రైనేజీలను విడిపించి,ప్రమాదం సంబంధించినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా కరెంటు షాక్ తో కానీ ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేవిధంగా వారిపై చర్యలు తీసుకుని ప్రజలకు మేలు జరిగే విధంగా వారి పై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలి

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 12** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు నాయకులు కార్యకర్తలు పూర్తి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని అభివృద్ధి పథకాలను అమలు చేయడానికి స్థానిక సంస్థల గెలుపు ఎంతో అవసరమని దీనికి ప్రజలు కూడా సహకరించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ గాని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల స్మారక స్తూపం ఆవిష్కరణ కార్యక్రమానికి వెళుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ కు నార్కెట్పల్లిలోని స్థానిక వివేరా హోటల్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అమలు



చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి గడపకు చేరేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ప్రతి గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాల ఎగిరేల చూడాలని ఆయన సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, జిల్లా పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు జరిపోతుల భరత్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు,ఆయనకు శాలువాలతో ఘనంగా స్వాగతం పలికి అభినందించారు.

## సీతారాం ఏచూరి కి ఘన నివాళులు

**చిట్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎర్రజెండా ఔన్నత్యాన్ని చాటి చెప్పిన సీతారాం ఏచూరి జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. శుక్రవారం సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ కు వారు హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి అంచెలంచెలుగా ఎదిగి అఖిల భారత కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శి గా అనేక ప్రజా ఉద్యమాలు నడిపారని అన్నారు. రాజ్యసభ సభ్యులుగా ఉండటమే కాకుండా ఉత్తమ పార్లమెంటేరియన్ గా అవార్డు పొందారని కొనియాడారు. సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిట్ట సరోజ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, గుడిసె లక్ష్మినారాయణ, ఐతరాజు యాదయ్య, మాదరబోయిన వెంకన్న, అక్కెనపల్లి నాగయ్య, కోనేటి రాములు, పాలమాకుల అర్జున్, రుద్రారపు పార్వతమ్మ, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, బండారు జనార్ధన్, గోకుల వెంకట్ రెడ్డి, చిరబోయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు

### ఆసరా స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. జానకి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇటీవల జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హరికృష్ణ ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తల్లి, తండ్రి తర్వాత ఉపాధ్యా యులకు గౌరవం ఉంటుం దని, భావితరాల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయు లేనని అన్నారు. ఎక్కువ సమయం గురువుల వద్దనే విద్యార్థులు గడుపుతారని, ఉపాధ్యా యులు విద్యార్థులకు రోల్ మోడల్ గా ఉండాలని పేర్కొన్నారు. కాలానుగుణంగా విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. సరస్వతి, డి. మోనిక, ఎల్. సరిత, ఏ. మోనిక, డి. భారతి, ఆర్. విమల, ఎం. పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులకు అండగా ఉన్న బిజెపి నాయకులు



**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 12** నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్లో తోపుడుబండ్ల వ్యాపారస్తులను స్థానిక మున్సిపల్ ఆదేశాల మేరకు సిబ్బంది తీసివేయాలని తెలపడంతో. వారికి అండగా నకిరేకల్ మున్సిపల్ కమిషనర్తో తోపుడుబండ్ల వ్యాపారస్తుల గురించి నిరాశ్రయులుగా మిగిలిపోతారని వారి వచ్చే ఆదాయం లేకుండా ఉంటుందని. వారినీ వ్యాపారం అదే స్థలంలో వ్యాపారం చేసుకునేలా చూడాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్స శ్రీనివాస్ గౌడ్, జిల్లా డాకయ్య మంగనపల్లి కిషన్, సైదులు,రాజు, అంజయ్య, రాములమ్మ,అనిత, భాస్కర్, నాగేందర్, వెంకన్న, ముత్తయ్య,తదితర వ్యాపార మిత్రులు తదితరులుపాల్గొన్నారు.

## రామలింగేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 12** మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెరువుగట్టు వాస్తవ్యులు దేవాలయ మాజీ ధర్మకర్త ఖమ్మంపాటి వెంకటయ్య పుట్టినరోజు సందర్భంగా ఆలయ మాజీ చైర్మన్ మేకల అరుణ రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహా మండపంలో అర్చక బృందం వేదాశీసులు స్వామి వారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించినారు మాజీ చైర్మన్ దంపతులు ఆయనను శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మేకల కరుణాకర్ రెడ్డి. బాలేం బిక్షం. మరియు గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే కుక్కల దత్తత కార్యక్రమం

### కార్యక్రమాన్ని ప్రారంభించనున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు !! సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### కుక్కల దత్తత, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి సెప్టెంబర్ 12, ప్రభాత వార్త:** కుక్కల దత్తత తో పాటు, వ్యాక్సినేషన్ చేసేందుకు ఉద్దేశించి నల్గొండ జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున చేపట్టనున్న కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, పశుసంవర్ధక, మున్సిపల్, అధికారులతో కలిసి కుక్కల వ్యాక్సినేషన్, దత్తతకై ఏర్పాటు చేస్తున్న రాంనగర్ పార్కులో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కుక్కల దత్తత కార్యక్రమంలో భాగంగా 13 న ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ముఖ్య అతిథులకు పోలీస్ డాగ్స్ ద్వారానే సెల్యూట్ తో పాటు, బొకేల అందజేత ఉంటుందని, అనంతరం కుక్కలకు ఇచ్చే వ్యాక్సినేషన్ ని ముఖ్య అతిథి పరిశీలిస్తారని, దత్తత ఇచ్చే కుక్కల పరిశీలన, బెలూన్లు ఎగరవేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఈ సందర్భంగా నిర్వహించే పోలీస్ డాగ్ విన్యాసాలను తిలకిస్తారని తెలిపారు. కుక్కల దత్తత అనంతరం ముఖ్య అతిథుల ప్రసంగం అనంతరం కార్యక్రమం ముగింపు ఉంటాయని, నల్గొండ జిల్లాలోని జంతు ప్రేమికులు ప్రత్యేకించి కుక్కలు దత్తత తీసుకోదల్చు కున్నవారు రాంనగర్ పార్క్ లో ఉదయం 7:30 గంటలకు హాజరుకావాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిడాక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఉన్నారు.




# పునరావాస కాలనీలో పనులు నాణ్యతగా చేపట్టాలి

### ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి సెప్టెంబర్ 12 ప్రభాత వార్త:** శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం పునరావాస కాలనీలో పనులు నాణ్యతతో చేపట్టాలని నిర్దేశించిన సమయంలో గా పనులు పూర్తి చేయాలని దేవరకొండ శాసన ^సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో 11 కోట్ల 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైన్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులకు అదేవిదంగా హరిజనాపురం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాన్ని ఆయన మాట్లా డుతూ... నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ ని ఎన్నో ప్రయాసలకోర్చి ఏర్పాటు చేస్తున్నామని, కాలనీలో అన్ని సౌకర్యాలను సకాలంలో కల్పించాలని, ముఖ్యంగా ట్రాన్స్కో అధికారులతో ఇదివరకే 69 లక్షల రూపాయలు డిపాజిట్ చేసినందున పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ పనులకు సంబంధించి అంచనాలను త్వరగా పూర్తిచేసి పనులను ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్య పరిష్కారం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు .ఈ కాలనీలో నిర్వాసితులకు మెరుగైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వీధి దీపాల ఏర్పాటుతోపాటు , సంబంధిత గ్రామ పంచాయతీ ద్వారా బిల్లుల చెల్లింపు పై దృష్టి సారించాలని ,సివిల్ పనులు అన్నింటిని నాణ్యతతో నిర్మించాలని, సరైన సమయంలో పనులు పూర్తిచేసి అప్పగించాలన్నారు. సుమారు



257 మంది నిర్వాసితులకు ఈ కాలనీలో ఇప్పటివరకు ప్లాట్లు కేటాయించడం జరిగిందని, తక్కిన 37 మందికి కూడా త్వరలోనే ప్లాట్లు కేటాయిస్తామని, ఇవన్నీ పూర్తి పారదర్శకతతో, లక్కీ డ్రా ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.కాగా శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపు గ్రామాలలో నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకపల్లి, వెంకపల్లి తండాలు ఉన్నాయి. సుమారు 289 మంది నిర్వాసితులకు ప్లాట్లతో పాటు, మోలిక సదుపాయాలను అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉంది. ఇందులో భాగంగా చింతపల్లి వద్ద 154 సర్వే నెంబర్ లో సుమారు 28.22 ఎకరాల్లో పునరావా సకాలనీని నిర్మించడం జరుగుతున్నదని ఇందులో భాగంగా ముందుగా 257 మందికి మొదటి విడతన ప్లాట్లు కేటాయించగా, మరో 37 మందికిప్లాట్లు కేటాయించాల్సి ఉందన్నారు . పునరావాస పనులలో భాగంగా విద్యుత్తు ,తాగునీరు, ట్యాంకుల నిర్మాణం, హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ సెంటర్లు, బోర్ వేల్స్ ఏర్పాటు, ఇరిగేషన్ శాఖ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ డ్రైన్ల నిర్మాణం, అంతర్గత రహ దారులు, అంగన్వాడి కేంద్రం,చౌక ధర దుకాణాల షాపులు, సిసి రోడ్ల నిర్మాణం వంటివి చేపట్టనున్నారు. మొదటి విడతన అంతర్గత రహదారులు, సైడ్ డ్రైన్లు,సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్టు తెలిపారు.అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను కనుక్కున్నారు. ఈ సందర్భంగా వారికి చాక్లెట్లను పంపిణీ చేశారు.ఆ తర్వాత ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి దేవరకొండ నియోజకవర్గం లో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలం పై చర్చించడమే కాకుండా, దేవరకొండలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ,ఎంపీడీవో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, కాయితీ జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సలీం, నల్లవెల్లి సదానందం, నర్సిరెడ్డి, క్షత్రజ్ఞ రాజు, గోవింద్ రవి, మాస భాస్కర్,సిద్దిక్ బాబా, జహంగీర్, రియాజ్, గుణమోని కొండలు యాదవ్, నల్లవెల్లి నరసింహ, కాసారపు శ్రీను,ఎల్లేంకి రాధకృష్ణ, కొర్ర రామ్ సింగ్,ఊజ్జిని నరేందర్ రావు, గిరి,ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,పాల్గొన్నారు.

# జిల్లాలో అక్రమ యూరియా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ హెచ్చరిక



**నల్గొండ టౌన్ ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవ సాయ సాగు దృష్ట్యా యూరియా ను సకాలంలో రైతు లందరికీ అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని, ఎవరైనా జిల్లాలో ప్రభుత్వ సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా రైతులకు అందకుండా అక్రమ నిల్వ చేసిన, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయించినా, పక్కదారి పట్టించినా, ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు.ఇప్పటికే జిల్లాలో సుమారు పది ఫర్టిలైజర్స్ దుకాణాలలో టాస్క్ ఫోర్స్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, రైతులను మోసం చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న పలువురుపై నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, గుర్రంపోడు పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు, శాలిగౌరారం పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, మొత్తం ఐదు కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క ఫర్టిలైజర్ షాప్ ల లైసెన్స్ రద్దు చేయుట కొరకు కలెక్టర్ కు నివేదిక పంపినట్లు వెల్లడించారు.ఎవరైనా యూరియాను అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలని అలాంటి వారిపై పి.డి ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.ఫర్టిలైజర్స్ యజమానులు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా ధరలను, యూరియా స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శించాలని తెలిపారు. అలాగే యూరియాను కృత్రిమ కొరత సృష్టించకుండా రైతులకు సహకరిస్తూ ఉండాలని సూచించారు.

# అమరవీరుల స్మారక స్తూపం ఆవిష్కరణ

### ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 12

నకిరేకల్ నియోజకవర్గంలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వల్లాల గ్రామంలో నైజాం నవాబు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల స్మారక స్తూపం ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేయుచున్న తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ కి పూల బొకేతో స్వాగతం పలికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నార్కెట్పల్లి మండల పార్టీ అధ్యక్షుడుబత్తుల ఉషయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గణేష్, మాజీ ఎంపీటీసీ భద్రయ్య, సాయిరాం, యాదయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ కి స్వాగతం పలికారు.

# సీతారాం ఏచూరి స్ఫూర్తితో వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఏకం చేయాలి

### రాజ్యాంగ పరిరక్షణ, కేంద్ర ప్రభుత్వ స్వతంత్ర సంస్థలను కాపాడుటకు ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేయాలి

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** సిపిఎం అఖిల భారత మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి స్ఫూర్తితో వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక శక్తులను ఏకం చేయాలని, కేంద్ర ప్రభుత్వ స్వతంత్ర సంస్థలను కాపాడుటకు ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేయాలని పార్టీ శ్రేణులకు సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు నల్లగొండ సిపిఎం జిల్లా కార్యాలయంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అధ్యక్షత వహించారు. తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి ఉద్యమం నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శి వరకు అంచలంచెలుగా ఎదిగిన సీతారాం ఏచూరీ పోరాట జీవితాన్ని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ సమయంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ తీరును ఆమె ఎదుటే విమర్శించిన దిశాలి ఏచూరీ అని.. ప్రధాని ఇందిరా ఆహ్వానించినా.. ఆమె కార్యాలయంకు వెళ్లకుండా ప్రధానినే విద్యార్థుల నడుమకు తీసుకవచ్చిన నాటి నుంచి ప్రతి పోరాటంలోనూ ఏచూరీ క్రీయాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. సీతారాం ఏచూరీ మరణం కార్మికవర్గానికి, లౌకికవాదులకు, ప్రజా స్వామ్యవాదులకు,ప్రతి సామాన్య కార్యకర్తను నవ్వుతూ పలకరిస్తూ అందరితో ఆత్మీయంగా మెలగుతారని.. సంపన్న కుటుంబ నుంచి వచ్చినా.. జీవితం అంతా ప్రజలతోని, ప్రజాపోరాటాలోతోనే గడిపారని.. ఐక్యరాజ్యసమితి వేదికపైనా తన వాణిని వినిపించారని.. అంతటి మార్క్సిస్ట్ మేధావిని కోల్పోవడం పార్టీకి, వామపక్ష ఉద్యమానికి పూడ్చలేని లోటన్నారు. ఏచూరీకి నల్లగొండతో ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని.. భక్తులు పుణ్యక్షేత్రాలు సందర్శించడం ఎలాగో.. కమ్యూనిస్టు అనే వారు జీవితంలో ఒక్కసారైనా నల్లగొండను సందర్శించాలని ప్రతిసారి చెబుతుండేవారని అన్నారు. 1997, 2019లో నల్లగొండ లో జరిగిన పార్టీ రాష్ట్ర మహాసభల్లో.. వివిద సందర్భాలలో నిర్వహించిన పోరాటాలలో సీతారాం ఏచూరీ స్వయంగా పాల్గొన్నారని తెలిపారు. 2015లో తెలంగాణా సమగ్రాభివృద్ధి, బిసి సబ్‌ప్లాన్, ప్రవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ నల్లగొండలో జరిగిన బహిరంగసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మొదటి బహిరంగసభకు హాజరయ్యారని గుర్తు చేశారు. ఆయన మరణం కమ్యూనిస్టు శ్రేణులకు, ప్రజాస్వామిక శక్తులు, వామపక్షవాదులకు, అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటన్నారు. ఈ సంతాపసభలో సిపిఎం జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, ఎండి సలీం, పి నర్సిరెడ్డి, గంజి మురళీదర్, దండెంపల్లి సత్తయ్య, కొండ అనురాధ, తుమ్మల పద్మ, సైదులు, పరిపూర్ణచారి, మన్నెం బిక్షం. వెంకన్న, రవి, కుంభం కృష్ణారెడ్డి, పామనగుండ్ల అచ్చాలు, ఆశోక్, అంజయ్య, భూపాల్, మధుసూదన్ రెడ్డి, మట్టయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆహ్లాదకర వాతావరణంగా తీర్చిదిద్దాలి

*గుండాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

పర్యావరణ పరిరక్షణ, పాఠశాలల్లో శుభ్రత, హరిత వాతావరణాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్‌హెచ్‌వీఆర్) పై శిక్షణ కార్యక్రమం శుక్రవారం గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు మాట్లాడుతూ పాఠశాలల్లో టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం, హ్యాండ్ వాష్ అలవాట్లు, జీవన నైపుణ్య శిక్షణ, విద్యార్థుల స్వీయాభివృద్ధి వంటి అంశాలను తప్పనిసరిగా స్వచ్ఛ హరిత విద్యాలయ యాప్ లో నమోదు చేయాలని, ప్రతి హెడ్‌మాస్టర్ ఈ విషయంలో శ్రద్ధ తీసుకుంటే, మండలానికి రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ పురస్కారం వచ్చే అవకాశం ఉందని సూచించారు. రిసోర్స్ పర్సన్ సకినాల సుమన్ మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాలల్లో శుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి పాఠశాలకు ఎస్‌హెచ్‌వీఆర్ ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వనుందన్నారు. మంచి రేటింగ్ సాధించిన పాఠశాలలకు రూ.1 లక్ష నగదు బహుమతి, ఉపాధ్యాయులకు ఉచిత విహారయాత్ర అవకాశం కూడా కల్పించనున్నారని వివరించారు. అలాగే సర్వే ప్రక్రియలో భాగంగా ప్రతి పాఠశాల తమ సమాచారం, ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. నమోదైన వివరాలను సంబంధిత అధికారులు స్వయంగా పరిశీలించి ధృవీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ, జంపాల రాజు, సిఆర్పి లింగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు కేటాయించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**

*బీబీనగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*



9 ఏళ్ల క్రితం కొండమడుగులో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రెండు రోజుల్లో పేదలకు కేటాయించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో అట్టి ఇండ్లను పేదలు ఆక్రమించుకుంటారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పేదలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే సిపిఎం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నిరసన కార్యక్రమం, మండల తహసిల్దార్ కు, గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాల ద్వారా సమస్యను తెలిపినప్పటికీ పది, పదిహేను రోజులు అవుతున్నా సమస్యను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్నప్పటికీ నిర్మాణమై ఉన్న ఇండ్లను పేదలకు కేటాయించే విషయంలో నిరక్ష్యం చేయడం సరైనది కాదని అన్నారు. స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రుణాలు ఇస్తున్నారు తప్ప, నిర్మాణమై ఉన్న ఇండ్లను స్థలాలు లేని పేదలకు ఎందుకు కేటాయించట్లేదని ప్రశ్నించారు. 30 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 30 మందికి కేటాయిస్తే ఇంకా స్థలాలు లేని పేదలు 100 మందికి పైగా ఉంటారని వారికి సర్వేనెం. 120 లోని ఏడెకరాల ప్రభుత్వ భూమిలో స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి, శివగళ్ళ పాండు, పెంట బోయిన బాలయ్య, అశోక్, సుధా అరుణ జ్యోతి, సొప్పరి లావణ్య, మీసాల వరలక్ష్మి, పాశం బుచ్చమ్మ, మంద మంగమ్మ, రామిడి మంజుల, పెంటపోయిన ఉమాదేవి, అనురాసి మంజుల, పొన్న అండాలు, వాకిటి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర లో లిఖించదగినది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

*రామన్నపేట సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*



రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో లిఖించదగినదని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మండలంలోని సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి స్థూపానికి వారు నివాళులర్పించి ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాని నాగిరెడ్డిపల్లి లో ప్రారంభించి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపించిన రావి నారాయణ రెడ్డి భూమి కోసం ,భుక్తి కోసం, తెలంగాణ ప్రజల విముక్తి కోసం జరిగిన గెరిల్లా యుద్ధ చరిత్ర ను, నేడు కేంద్ర ప్రభుత్వ బిజెపీ పార్టీ వక్రీకరిస్తూ హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటం గా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చరిత్రను చదివితే, తిరగ వెస్తే అందరికి తెలుస్తుందని, వారు నమ్మిస్తే ప్రజలు నమ్మరని గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. చరిత్ర ఒక రకంగా ఉన్నప్పుడు, మీ రాజకీయాల కోసం వేరేలా చిత్రీకరించే ప్రయత్నం చేస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం పాఠ్యాంశంలో చేర్చి ప్రజలకు, ఇప్పటి యువతకు తెలిసేలా చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది యువ కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసారని, మూడువేల గ్రామాలకు విముక్తి కలిపించారని, 10వేల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదని తెలిపారు. ప్రభుత్వం సెప్టెంబర్ 17 వ తేదిని విలీన దినోత్సవాన్ని అధికారికంగా జరిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, గాలయ్య, ఊట్కూరి కృష్ణ, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్, చిందెం మల్లేష్, పల్లే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# సేవా పక్షంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**మాధురి చంద్ర జిల్లా సేవా పక్షం కో కన్వీనర్**

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవాపక్షం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భువనగిరి పట్టణ సేవ పక్షం కన్వీనర్ కొల్లోజు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సేవాపక్షం కో కన్వీనర్ మాధురి చంద్ర హాజరై మాట్లాడుతు స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరాలు, పేదలకు, వికలాంగులకు, వృద్ధులకు సహకరించడం వంటి తదితర సేవా కార్యక్రమాలు చేపట్టి "సేవాపక్షం" విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన కార్యాచరణను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సేవా పక్షం కో కన్వీనర్ లు ఇండ్ల సత్యవతి, కొలిచెలిమ మల్లికార్జున్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు పాదరాజు ఉమా శంకర్రావు, మంగు నర్సింహ్మా రావు, ఉడుత భాస్కర్, కానుకుంట్ల రమేష్ ,కట్టమోజు ఉషా కిరణ్, తెల్జూరి శివ లింగం, తాడూరి రాజ్ కుమార్, రావుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.






## నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

*బీబీనగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*



మండలంలోని ఎర్రబెట్టి తండా చెందిన గుగులోతు రాజు నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చనిపోయిన రాజు నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఏర్పాటు చేయగా ఆ కుటుంబానికి శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బానోతు చందు నాయక్, బాలు నాయక్, కొండల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే ఏచురికి ఇచ్చే ఘన నివాళి

*రామన్నపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*



అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే సీతారాం ఏచూరి కి మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో సిపిఎం పూర్వ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయుధ సంపత్తితో ప్రపంచ దేశాలను భయాందోళనకు గురి చేస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే సీతారాం ఏచూరి కి మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు ఎండి రషీద్ ఆవనగంటి నాగేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, పల్లె సత్యం, శాఖా కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, గట్టు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక మండల నూతన కమిటీ ఎన్నిక

*భువనగిరి అర్ రూరల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

కల్లుగీత కార్మిక సంఘం భువనగిరి పదవ మండల మహాసభ శుక్రవారం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు మాట్లాడుతూ కల్లు గీత కార్మికులు వృత్తిలో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, కార్మికుల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా నూతనంగా మండల మహాసభలో ఎన్నికైన మండల కమిటీ పనిచేయాలని అన్నారు. బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి మండలంలో కల్లుగీత కార్మిక సంఘం ప్రతిష్టను పెంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు. నూతన మండల కమిటీని గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షుడు గా పాండాల మైసయ్య. మండల సలహాదారుల మట్ట బాలరాజు, అధ్యక్షులుగారాంపల్లి సోములు, మండల కార్యదర్శి గా మచ్చ భాస్కర్, కోశాధికారిగా కొండా అశోక్ , ఆఫీసు బేరర్లుగా రంగ కొండల్, గడ్డమీది సోములు, గడ్డమీది చంద్రయ్యా,గోదా సాయిలు. దంతూరి వెంకటేష్. మచ్చ బిక్షపతి.మచ్చ బాలకృష్ణ బోయిని నరసింహ బబ్బురి పోశెట్టి. భువనగిరి వెంకటేష్. ఋషిగంపల చంద్రమోళి. రాగుల వెంకటేష్. గంధమల్ల భాస్కర్ నాలపట్ల రాజు రాంపల్లి వెంకటేష్. కొండ నందు. ఎడ్ల రాంబాబు లు ఎన్నికైనట్లు ప్రకటించారు.

## ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

*మిర్యాలగూడ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

లౌకిక విలువల కోసం సీతార్నా ఏచూరి జీవితాంతం పోరాడారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీతారాం ఏచూరిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సోషలిజం కోసం జరిగే పోరాటంలో లోక విలువలను కాపాడుకోవడం చాలా ముఖ్యమని. నమ్మి జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడు సీతార్నా ఏచూరి అన్నారు. ఆయన కృషిని కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్



మల్లు గౌతమ్ రెడ్డి, పాండు, జిల్లా నాయకులు రవి నాయక్, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి ్మ, అయూబ్, సీనియర్ నాయకులు కె రమేష్ ఊర్మిళ, గోవర్ధన, పాపి రెడ్డి, అరుణ, పులమ్మ, రామచంద్ర, చౌగాని వెంకన్న, వాడపల్లి రమేష్, పిల్లుట్ల సైదులు, కోడిరెక్క మల్లయ్య పాల్గొన్నారు.

## సాయుధ పోరాట యోధులు కన్నెగంటి రంగయ్య మృతి

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కన్నెకంటి రంగయ్య (108) అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాదులోనీ ఉప్పల్ లో ఉండే తన కుమారుడి ఇంట్లో మృతి చెందారు. రంగయ్య కు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గారి పల్లి గ్రామానికి చెందిన కన్నెకంటి రంగయ్య సర్పంచ్ వ్యవస్థ ఏర్పడగానే మొదటిసారి యాద్గారిపల్లి కి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. మండల వ్యవస్థ ఏర్పడగానే మొదటిసారిగానే మిర్యాలగూడ మండల పరిషత్ ఎంపీపీగా పనిచేశారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ పని చేశారు.నాటి వీర తెలంగాణ రైతాగ సాయుధ పోరాటంలో దళ కమాండర్ గా పనిచేసి ఎన్నో పోరాటాలు సాగించారు. ఆరు సంవత్సరాల పాటు మహారాష్ట్ర ఔరంగాబాద్ జైల్లో గడిపారు. ముసీరాబాద్ జైల్లో 2 సంవత్సరాలు జైలు జీవితాన్ని గడిపారు. 4 ఏళ్ల అజ్ఞాతంలో ఉండి నాటి సాయుధ పోరాటాన్ని నడిపించారు. నిజాం నవాబులకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేశారు. చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పనిచేశారు. నేడు యాదగిరి పల్లి లో అంత్యక్రియలు



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కన్నెకంటి రంగయ్య అంత ్యక్రియలు నేడు శనివారం మిర్యాలగూడ మండలం యాదిగిరి పల్లిలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం రాత్రి హైదరాబాదు నుండి మృతదేహాన్ని యాద్గర్ పల్లికి తీసుకొచ్చారు. ఆయన మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్. డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి. పాండు, శశిధర్ రెడ్డి, రేమిడాల పరుశురాములు, సీతారాములు, వినోద్ నాయక్, పోలే పోయిన వరలక్ష్మి ్మ, అయూబ్, రొండి శ్రీనివాస్ గ్రామ సిపిఎం నాయకులు కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం, భవాని తదితరులు సంతాపం ప్రకటించారు.

## మెరుగైన బోధనలతోనే గుర్తింపు

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 12 ప్రభాత వార్త*

మెరుగైన బోధనలతోనే ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు లభిస్తుంది అని బకల్ వాడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి. రిసోర్స్ పర్సన్ లు కుర్ర కృష్ణ కాంత్ నాయక్, సైదిరెడ్డి లు అన్నారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో గణితం సబ్జెక్టు పై జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు వినూత్న బోధనల కొరకు కాంప్లెక్స్ సమావేశాలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రశాంతి, గణిత ఉపాధ్యాయులు జ్యోతిలక్ష్మి ్మ, నాగమణి, శ్రీను నాయక్ లను



సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టీ ఎం ఎఫ్ సీనియర్ ఉపాధ్యాయులు పండిత్ రెడ్డి, మెహరాజ్, శ్రీశైలం,శశిధర్ రెడ్డి, తావుర్య, స్కైలాబ్, రామ్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణం



*భువనగిరి, సెప్టెంబర్ 12 ప్రభాత వార్త*

మహామేధావి, సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాల్లో తీరని లోటు కలిగించిందని వక్తలు పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సామ్రాజ్యవాదం సవాళ్లు అనే అంశంపై సదస్సులో ఆయన ఆశయాలు, ఆలోచనలు విస్తృతంగా చర్చించబడ్డాయి.ఈ సదస్సుకు కల్లూరి మల్లేశం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, బిఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి చిన్న వయసు నుంచే విద్యార్థి ఉద్యమాల పట్ల ఆసక్తి పెంచుకున్నారన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, ఐలు జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి కుమార్, యస్. మల్లారెడ్డి, బర్రె సుదర్శన్, ధనాప్ రెడ్డి, బర్రె ప్రకాష్, చిన్నయ్య,. శ్రీనివాస్ చారి, మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, ఈర్లపల్లి ముత్యాలు, లావుడియ రాజు, వనం రాజు, లలిత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన బోధనలతోనే గుర్తింపు

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 12 ప్రభాత వార్త*

మెరుగైన బోధనలతోనే ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు లభిస్తుంది అని బకల్ వాడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి. రిసోర్స్ పర్సన్ లు కుర్ర కృష్ణ కాంత్ నాయక్, సైదిరెడ్డి లు అన్నారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో గణితం సబ్జెక్టు పై జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు వినూత్న బోధనల కొరకు కాంప్లెక్స్ సమావేశాలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రశాంతి, గణిత ఉపాధ్యాయులు జ్యోతిలక్ష్మి ్మ, నాగమణి, శ్రీను నాయక్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టీ ఎం ఎఫ్ సీనియర్ ఉపాధ్యాయులు పండిత్ రెడ్డి, మెహరాజ్, శ్రీశైలం,శశిధర్ రెడ్డి, తావుర్య, స్కైలాబ్, రామ్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నేడు మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం కోర్టు సముదాయంలో ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలాత్ నిర్వహించనున్నట్టు స్థానిక ఐదో అదనపు జిల్లా జడ్జి, న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ జి.వేణు శుక్రవారం విలేఖరులకు తెలిపారు. సముదాయంలోని సబ్ కోర్టు, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో రాజిపడ దగిన సివిల్, ప్రీ లిగ్టేషన్ కేసులు, బ్యాంకు కేసులు రాజీమార్గం ద్వారా కక్షి దారులు, ఫిర్యాధిలు లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చున్నారు. లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నదిరా తభష్యుం

*మాడుగులపల్లి , సెప్టెంబర్ 12ప్రభాత వార్త*




విద్యార్థులలో, వ్యక్తిత్వ వికాసం, సృజనత్మక, హాజరు శాతం పెంపు, వంటి అంశాలలో, విద్యార్థులకు బోధనాంశాలలో ప్రత్యేక మెళకువలు వంటి అంశాలలో ప్రత్యేక నైపుణ్యం కనబర్చిన వారికీ,సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినం సందర్భంగా, అందించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కుక్కడం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నధిరా ఎంపిక కాగా, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.

## మల్లేశ్వరమ్మకు ఘనంగా అంతిమ వీడ్కోలు

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 12 ప్రభాతవార్త.*



ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు దివంగత తిరునగర్ గంగాధర్ సతీమణి, పట్టణ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తిరు నగరు భార్గవ్ మాతృమూర్తి తిరునగరు మల్లీశ్వరమ్మ అంత్యక్రియలు శుక్రవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆమె అనారోగ్య సమస్యలతో ఈ నెల 10న మృతి చెందడంతో కుటుంబ సభ్యులు విదేశాల్లో ఉండటంతో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అంతకుముందు ఆమె మృతదేహాన్ని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) లు సందర్శించి ఆమె మృతదేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి ఆమె అంతిమ సంస్కారాల్లో పాల్గొని పాడే మోశారు. ఆమె చితికి భార్గవ్ పండించి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పగిడి రామలింగ యాదవ్. స్కైలాబ్ నాయక్. నూకల వేణుగోపాల్ రెడ్డి. దేశిడి శేఖర్ రెడ్డి. ముదిరెడ్డి నర్సిరెడ్డి. గోదాల జానకి రామ్ రెడ్డి. నాయకులు ఎడ డవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, మగ్దుంపాషా, విష్ణు. మలగం రమేష్. ఉదయ భాస్కర్ గౌడ్. బొలిశెట్టి గంగాధర్. గంగుల బిక్షం యాదవ్. కోల నాగరాజు. రమేష్ తదితరులున్నారు.

## మహిళా రైతుకు గాయాలు

*మాడుగులపల్లి, సెప్టెంబర్ 12ప్రభాత వార్త*



మహిళా రైతుకు గాయలైన సంఘటన మండల కేంద్రంలోని, ప్రాథమిక సహకార సంఘం మాడుగులపల్లి సబ్ సెంటర్ నందు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఇంద ుగుల, మాడుగులపల్లి గ్రామాలకు చెందిన రైతు గామల్ల ఎల్లమ్మ భర్త వెంకన్న వీరిద్దరూ కూడ యూరియా కొరకు క్యూ లైన్ లలో నిలబడగా, రైతులు ఒకే సారి గుంపులు గా, ఒకరి నొకరు నెట్టుకొంటూ, కిటికీలో చేతులు పెట్టి టోకెన్ లను అందచేస్తుండగా, ఒకే సారి కిటికీ తలుపులు ముయడం తో గమనించని మహిళా రైతు చేతులు కిటికీలో పడి గాయాలు కాగా స్థానికులు, అంబులెన్సు లో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి వివారాలు తెలియాల్సి ఉంది.




# ట్రాన్స్ పోర్ట్ కార్మికులను ఆదుకోవాలి

*..హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాత వార్త :*

దేశంలో రాష్ట్రంలో ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థ ద్వారా వస్తు న్న నిత్యావసర వస్తువుల ను ప్రజలకు అందిస్తూ సేవ చేస్తున్న ట్రాన్స్ పోర్ట్ కార్మి కులను ప్రభుత్వ ఆదుకో వాలని ఆల్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాంబాబు కోరారు. హుజూర్ నగర్ పట్టణం లో సిఐటియు అనుబంధ ఆల్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రథమ మహాసభ పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాల యం లో నందిపాటి సైదు లు




అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ డ్రైవర్లు, వర్కర్ల సంక్షేమం కోసం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాదంలో మర ణించిన కుటుంబాలకు రూ 10 లక్షలు, సహజ మరణానికి రూ 5 లక్షలు, అంగవైకల్యం కలిగితే రూ 3 లక్షలు పరి హారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆటో కార్మికు డి కి రూ 12 వేలు సహా యం అందించాలనీ, విచ్చలవిడి గా ఆటో డ్రైవర్లకు విధిస్తున్న చలానాల నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించు కోవాలన్నారు. ఈ కార్యక్ర మం లో సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు శీలం శ్రీను, ఎల్క సోమయ్య గౌడ్, ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గండు ఉపేందర్ గౌడ్, అనిల్ కుమార్, తండు వినోద్, యం విజయ్, బాల సైదా, నాగరాజు, శివ, రాజు, అంజయ్య, సతీష్, లక్ష్మయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల్లో ఇచ్చిన విధముగా ఫించన్ అమలు చేయాలి



*చింతలపాలెం ( ప్రభాత వార్త) సెప్టెంబర్ 12:*

ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఫించన్లు పెంచి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు, చేనేత, బీడీ, కార్మికులకు ఫించన్లు అందజేయాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం రోజున తహసీల్దార్ కార్యాలయంను ముట్టడి చేయడం జరిగింగి. ఈ నేపథ్యంలో చింతలపాలెం తహసీల్దార్ కార్యాలయం వద్దకు వృద్ధులు, వికలాంగులు, ఫించన్లు లబ్ధిదారులు చేరుకొని తహసీల్దార్ సురేందర్ రెడ్డిని కలిసి ఫించన్ల పెంపుదలను గురించి, ప్రభుత్వానికి తెలుపమని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు మాట్లాడుతూ ఆసరా ఫించన్లు అందే వారికి 4000, వికలాంగుల ఫించన్లు అందే లబ్ధిదారులకు 6000 రూపాయలను ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని వదిలేదు అన్నారు. సుమారు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్స రాలు గడుస్తున్న ఇచ్చిన మాట నిలబెట్టుకోవలేదని మండి పడ్డారు. ఫించన్లు పెంచకపోతే ప్రభుత్వం మీద ఉద్యమం చేయడం తప్పనిసరి అని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు బాల చంద్రుడు మాదిగ, యేసు మాదిగ, గోపి మాదిగ, రామారావు మాదిగ, వెంకటేశ్వర్లు మాదిగ, విజయ్ మాదిగ, సైదులు మాదిగ, రవీందర్ మాదిగ, నాగేశ్వరరావు , శంబయ్య, వృద్ధులు, వికలాంగులు పాల్గొన్నారు.

## గ్రూప్I పరీక్షను తిరిగి మళ్లీ నిర్వహించాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*



రా ష్ట్ర ం లో టీజీపీఎస్సీ గ్రూప్ వన్ పరీక్ష తిరిగి నిర్వహించాలని బి ఆర్ ఎస్ వి రాపోలు నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలో ఉన్న గ్రంథాల యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువ తీ యువకులతో ఆయన గ్రూప్ వన్ పరీక్ష అక్రమాలపై చర్చించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీజీ పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షలో పూర్తిగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ పరీక్షలో తెలుగు మీడియం లో రాసిన విద్యార్థుల కు పేపర్ వాల్యుయేషన్ లో తీవ్ర అన్యా యం జరిగిందన్నారు. ఈ విష యం లో హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన కోరారు. హైకోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుతం గ్రూప్ వన్ పరీక్షలు రద్దు చేసి తిరిగి పూర్తి స్థాయిలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ యస్వి నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగ నాగరాజు, నాయకులు పెరుమాళ్ళ సతీష్ కుమార్, యూత్ నాయకులు నగేష్ రాథోడ్, షేక్ ఇంతియాజ్, మేరీగ సాయి తదితరులు పాల్గొ న్నారు

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ



*..హుజూర్ నగర్ రూరల్ , సెప్టెంబర్ 12,ప్రభాతవార్త*

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో శుక్రవారం స్వామివారికి కుంకుమ పూజ, అనంతరం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజ, అర్చనలు, అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తంగా అర్చకులు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగా కవిత, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, యరగాని గోపాలం, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, సత్యనారాయణ. ములుగు భాస్కర్ వీణ ,జూలకంటి ఉపేందర్ ,మమతా, సురభి సైదులు. వెంకన్న. గూడవు బ్రహ్మం, వీరస్వామి, సైదులు, అనసూర్యమ్మ, పుష్పలత, అరుణమ్మ, శాంతమ్మ, భవాని, పద్మ, కరుణ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ లోపంతో నిర్వీర్యం అవుతున్న పల్లె ప్రకృతి వనాలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించాలని లక్ష్యంతో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాలు పర్యవేక్షణ లోపంతో నిర్వీర్యం అవుతున్నాయి, గ్రామాలలో అహ్లాద వాతావరణ నెల కొల్పాలనే లక్ష్యంతో నిర్మించిన ప్రకృతి వనాలు నిర్వహణ లోపంతో నిర్దేశించిన లక్ష్యం కోల్పోయింది,



నేరేడుచర్ల మండలంలోని పెంచికల్ దిన్న గ్రామంలో గత ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ రాష్ట్ర ప్రభుత్వ నిధులచే ప్రతి పల్లెల్లో ఏర్పాటు చేసినట్లుగానే గ్రామంలో కూడా ఏర్పాటు చేశారు, స్వతహాగా వన ప్రేమికుడైన అప్పటి సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి జిల్లాలోనే ఉత్తమ పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసి ఉత్తమ అవార్డు అందుకున్నారు ,పల్లె ప్రకృతి వనానికి అనుకొని ఉన్న గ్రామ ఊర చెరువు కట్ట సైతం దాతల సహకారంతోఫెన్సింగ్ వేయించి రోడ్డు వైపు ఉన్న కట్ట చుట్టూ చెట్లను అందంగా నాటించి సంరక్షి మంచి పచ్చని వాతావరణం నెలకొల్పగా నేడు అధికారుల పర్యవేక్షణ లోపం, గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం, పల్లె ప్రకృతి వనాలు, వన సంరక్షణకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో దాతల సహకారంతో వేయించిన ఫినిషింగ్ వైరును దొంగలు ఎత్తుకుపోగా ఆకతాయిలు ఫెన్సింగ్ స్తంభాలను పగలగొట్టడంతో రక్షణ కరువైంది, పల్లెల్లోనూ ప్రకృతి వనాలు పచ్చదనం కరువైతున్న ఈ రోజుల్లో మంచి వాతావరణానికి సహాయసహకారాలు అందించి పునరుద్ధరించి సంరక్షించాలని, పర్యవేక్షకులను సంరక్షణ ను ఏర్పాటుచేసిదొంగలు, ఆకతాయిల బారిన పడకుండా అందరికీ ఉపయోగపడే పచ్చదనం పల్లెల్లో చర్యలు తీసుకోవాలని వృక్ష ప్రేమికులు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## వైభవంగా అభిషేకాలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 12...*



మేళ్లచెరువులోని శ్రీ దుర్గా దేవి ఆలయంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీనగర్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ప్రియా నగర్ లో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవార్లకు వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో పాలాభిషేకాలు సామూహిక సహస్ర నామ కుంకుమార్చనలు మంగళహారతులు దైవనామ స్మరణ భజనలు కీర్తనలు గుడి సేవలు విశేష అర్చనలు అనేక ఆరాధనలు నిర్వహించారు, ఈ పూజ కార్యక్రమాలను వేద పండితులు కొంకపాక రాధాకృష్ణశర్మ, విష్ణువర్ధన శర్మ, ధనుంజయ శర్మ, భాను కిరణ్ శర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, వెంకట్ నారాయణ, వాసుదేవా శివాచార్యులు, మారే పల్లి పవనకుమారాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు

## 104 ఉద్యోగులకు వేతనాలు ఇచ్చి ఆదుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :*



104 (అంబులెన్స్) గ్రామీణ సంచార వాహనాల ఉద్యోగులకు జీతాలు అందించి ఆదుకోవాలని 104 ఉద్యోగి నందిపాటి సైదులు కోరారు. ఐదు నెలలుగా వేతనాలు అందించడం లేదని అర్ధ నగ్నంగా నిరసన తెలుపుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అప్ప ట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ 104 సేవల కోసం 1072 మంది ని ఔట్ సోర్సింగ్ ద్వారా సిబ్బంది ని నియమించారని ఇందులో ఉద్యోగులు 2009 నుంచి 2022 వరకు సిబ్బంది ఉద్యోగ బాధ్యత లు నిర్వహించారన్నారు. టిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 104 వాహనాలను పూర్తిగా నిలుపుదల చేసి అందు లో లో పని చేస్తున్న ఉద్యోగుల ను వైద్యశాఖ లో వివిధ విభాగా లలో సర్దుబాటు చేశారని తెలిపా రు. ఇలా నియమించబడిన ఔట్సోర్సింగ్ 104 ఉద్యోగులు తమకు కేటాయించినటువంటి విభాగాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం నెలనెలా జీతాలు ఇవ్వకపోవ డంతో మా కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత 5 నెలలు గా జీతాలు రాక కుటుంబాలు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలి

*..హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా శ్రీనివాసపురం గ్రామంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. హుస్సేన్ మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని, భవిష్యత్ మొత్తం కమ్యూనిజమే అని పేర్కొన్నారు. దేశంలో విపరీతంగా పెరిగిపోతున్న కుల, మత, రాజకీయాల పై పోరాడాల్సిన అవసరముందన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగిళ్ళ వెంకటచంద్ర షేక్ ,ఖాసిం ,సైదా , తంగళ్ళ గోపరాజు, వీరస్వామి, శ్రీను, వీరబాబు, అంజయ్య , సైదమ్మ, నంద , అన్నపూర్ణ , వీరయ్య, ఉదయగిరి, శైలజ, వెంకటమ్మ, పుష్ప, భాగ్యలక్ష్మి, నాగరాజు, సంజయ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేత

**ఆలేరు,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లలోకి వరదనీరు చేరాయి.నీటమునిగిన ప్రదేశాలను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్డీవో కృష్ణారెడ్డిలు శుక్రవారం పరిశీలించారు.ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు.12వ వార్డులో కొట్టే గుమ్మల సాగర్ రెడ్డి పాత ఇల్లు గోడ కూలిపోయింది. పుట్ట పవన్ అశోక్ లేలాండ్ పూర్తిగా ధ్వంసం అయింది.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి లో తట్టు ప్రాంతాల ముంపుకు గురైన నీళ్లు చేరి నష్టపోయిన కుటుంబాలను



పరామర్శించి నిత్యవసర సరుకులు ను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మాట్లాడుతూ..ముంపు ప్రాంతాలను గురికాకుండా ఉండడం ఉద్దేశంతోనే గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి యుటిఎఫ్ఐ ఒక కోటి 90 లక్షలు రూపాయల నిధులతో స్టోమో వాటర్ డ్రైనేజ్ కు శంకుస్థాపన చేశారని, టెండర్ వేయడం జరిగిందని, ప్రభుత్వం మారడంతో స్థానిక ఎమ్మెల్యే దృష్టి కూడా తీసుకు వెళ్లడం జరిగిందని, బడ్జెట్ ఉన్న పనులు మొదలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి సాధించాలని కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర కల్లూరి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ. బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించి అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం,మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, గుట్ట పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, జెల్లీ నర్సింహులు చిరిగిరి సాగర్,దయ్యాల సంపత్, ఎండీ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**ఆలేరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆహారం నాణ్యత పై ప్రత్యేకదృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఉపాధ్యాయులకు జరుగుతున్న ఫిజికల్ సైన్స్ శిక్షణను పరిశీలించిన అనంతరం డిజిటల్ క్లాస్ బోధన విధానాన్ని తరగతి గదిలో కూర్చుని విన్నారు.తరువాత కొలనుపాకలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను ఆయన పరిశీలించారు.పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే పూర్తయిన ఇండ్ల లబ్దిదారుల ఖాతాలలో నిధులు జమ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్, సెక్రటరీ భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో ఉంచాలి : ఎంఈఓ

**తుర్కపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి పాఠశాల నుండి ఫోటోస్ యాప్‌లో అప్లోడ్ చేసి మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో ఉంచాలని ఎంఈఓ వి.మాలతి అన్నారు.శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో స్వచ్ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ 2025 26 మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉన్నటువంటి మౌలిక వసతులకు సంబంధించిన ఫోటోలను ఎస్హెచ్వీఆర్ యాప్ ని డౌన్లోడ్ చేసుకొని ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ అప్లోడ్ చేసిన పాఠశాలల్లో మొదటి మొదటి స్థాయిలో ఎంపిక చేసిన పాఠశాలను రాష్ట్రస్థాయిలో కూడా ఎంపిక చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, స్వరూపారాణి, బాలమణి, మంజూష రాణి, సత్యం, సుజాత, రవీందర్ నాయక్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు వీరస్వామి, భాస్కర్, శారద పాల్గొన్నారు.

# పొట్టిమర్రి వాగు వద్ద కుంగిన రోడ్డు

## సొంత ఖర్చులతో రిపేరు చేయించిన బుడిగ పెంటయ్య గౌడ్

**రాజాపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



రాజపేట మండలం కాల్వపల్లి పొట్టిమర్రి వద్ద అకాల వర్షానికి కుంగిన రోడ్డును కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుడిగె పెంటయ్య గౌడ్ దగ్గరుండి రిపేర్ చేయించారు. శుక్రవారం ఉదయం ఈ విషయం తెలిసిన వెంటనే హుటా హుటిన సంఘటన స్థలానికి వెళ్లి సొంత ఖర్చులతో మట్టిని, రాళ్ళను తెప్పించి ప్రత్యేక ట్రాక్టర్, జెసిబి తో రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డును తాత్కాలికంగా మరమత్తు చేయించారు.సుమారు 6 గంటలకు పైగా సంఘటన స్థలం వద్దనే ఉండి వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.బుడిగే పెంటయ్య గౌడ్ చేయిస్తున్న పనిని పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ బాలరాజ్ గౌడ్, రఘునాపురం అధ్యక్షులు బింగి రమేష్, రాజాపేట టౌన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి చల్లూరు చిన్న పోచయ్య, రాజాపేట చికెన్ సెంటర్ కేదారి తదితరులు పాల్గొని పరిశీలించారు. ఎస్సై అనిల్ కుమార్ పోలీసు బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బుడిగె పెంటయ్య గౌడ్ చేసిన సేవ సహకారం పట్ల మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు చెప్పారు. వాహన చోదకులు సంతోషం వ్యక్తం చేశారు.

# పంట వివరాలు నమోదు చేసుకోవాలి

## ఏ.డి.ఏ. శాంతి నిర్మల

**రాజాపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



రాజాపేట మండలంలోని రైతులందరూ వంట వివరాలు క్లస్టర్ ఏరియా వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని ఏ డి ఏ శాంతి నిర్మల సూచించారు.శుక్రవారం రాజపేటలో రైతుల పంట పొలాలను పరిశీలించారు.డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్, రెగ్యులర్ క్రాప్ బుకింగ్ పంట వివరాలు నమోదు జరుగుతున్నది అన్నారు.వచ్చే నెల 20వ తేదీ లోపు రైతులందరూ ఏఈ ఓల వద్ద నమోదు చేసుకుంటేనే పంటలు విక్రయించేటప్పుడు ఇబ్బందులు తలెత్తవని సహకరించాలని కోరారు. ఆమె వెంట రాజాపేట మండల వ్యవసాయ అధికారిణి పద్మజ, ఏఈఓ రైతులు ఉన్నారు.




# యాదగిరిగుట్ట క్షేత్రం లో ఉంజల్ సేవ

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



యాదగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా చేపట్టారు. శుక్రవారం సాయంత్రం అమ్మ వారిని బంగారు ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ఆలయతిరు,మాడీ వీధుల్లో ఊరేగించారు.మహిళలు మంగళహారతులతో అమ్మవారికి స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారిని అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజలిసేవోత్సవం నిర్వహించారు.ఇక ప్రధానాలయంలో సంప్రదాయ పూజాకార్యక్రమాలు కొనసాగాయి.వేకుజామున సుప్రభాత సేవ,ఆరాధన,గర్భాలయంలో స్వయంభూలకు అభిషేకం,సహస్రనామార్చాన తదితర పూజలు నిర్వహించారు.

# ఇందిరాపార్క్ ధర్నాకు బయలుదేరిన తెలంగాణ ఉద్యమకారులు

**రాజాపేట సెప్టెంబర్: 12 ప్రభాతవార్త:**



తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో ఇందిరాపార్క్ ధర్నా కార్యక్రమానికి రాజపేట మండలం లోని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యమకారులు శుక్రవారం బయలుదేరారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు కార్య చంద్రమౌళి,జిల్లా ప్రధానకార్యదర్శి పెంట సత్యనారాయణ, ఉచ్చంతల బాలయ్య,ఆకిరెడ్డి నరసింహులు, చింతలదాసు,కొన్నే శివశంకర్, వేముల గోపి, జె.వెంకటయ్య, నీల బిక్షపతి, కర్రె సత్యనారాయణ,సాకలి బిక్షపతి, సుశీల, వినోద, భానోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక వాహనంలో బయలుదేరిన సందర్భంగా రాజపేట జాతిపిత మహాత్మా గాంధీవిగ్రహం వద్ద కొద్దిసేపు నిలబడి నినాదాలు చేశారు. ఉద్యమకారులకు 250 చదరపు గజముల స్థలము 20వేల రూపాయల పెన్షన్ ఇతర డిమాండ్ల ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.త్వరలోనే రాష్ట్రవ్యాపిత బస్సుయాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు.

# పాతగుట్ట దేవస్థానంలో విశేష పూజలు

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పాతగుట్ట స్వామి వారి ఆలయం అనుబంధ దేవాలయమైన శ్రీ పాత శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో శ్రీ వైష్ణవ సాంప్రదాయం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఈ నెల వచ్చే సోమవారం రోజున వైష్ణవానాం కణ్ణన్ తిరునక్షత్ర ఉత్సవములు అత్యంత వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈఓ ఎస్ వెంకట్రావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సాయంత్రం ఐదు గంటలకు శిఖ్యోత్సవము,ఉట్లు కోట్టుట, కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయంలో రుక్మిణీ కళ్యాణోత్సవం నిర్వహించి, కణ్ణన్ తిరునక్షత్రం సందర్భంగా ఈ నెల పదిహేనవ తేదీ సోమ వారం రోజున భక్తులచే జరిపించు నిత్య శాశ్వత కళ్యాణం బ్రహ్మోత్సవం సుదర్శన నారసింహ హోమం, భోగములు రద్దు చేస్తున్నామని సోమవారం రోజు ఉదయం తొమ్మిది గంటలకు కణ్ణన్ పెరుమాళ్కు శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఉత్సవమూర్తులకు నవకలశ స్నపన విశేష తిరుమంజన సేవ కైంకర్యలు జరుపుతామని అన్నారు.

# సంగెం కోడూరు మధ్యలో ఉన్న వాగు పై బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

*తుంగతుర్తి. సెప్టెంబర్ 12. ప్రభాతవా*



సంగెం కోడూరు మధ్యలో ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం స్థానికులతో కలిసి వాగు వద్ద సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ సంగెం కోడూరు వాగు పై వంతెన నిర్మాణం పనులు చేపట్టి సంవత్సరం కాలం పూర్తి అయినా, బ్రిడ్జి నిర్మాణం నేటికి పూర్తి కాలేదు అన్నారు. పంట పొలాలకు ఎరువులు, చీడపురుగులకు మందులు స్ప్రే చేయలేక పంటలు మొత్తం కూడా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. పంట పొలాలలో పనిచేయుటకు కూలీలను ట్రాక్టర్ల పై తీసుకెళ్తూ వయా వెలుగుపల్లి లేదా నూతనకల్లు మీదుగా రాకపోకలు కొనసాగిస్తూ, విపరీతమైన ఆర్థిక నష్టాలకు రైతులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేత మేపలేని పశువుల కాపరులు పశువులను సగం ధరకే అమ్ముకుంటున్న దుస్థితి నెలకొన్నదని అన్నారు. ఈ పరిస్థితికి ప్రభుత్వ అలసత్వమా లేక కాంట్రాక్టర్ నిరక్ష ్యమ్మా అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనియెడల రాబోయే రోజుల్లో జరిగే నష్టాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జటంగి లింగయ్య, కలకొట్ల రాజు, మిడిదొడ్డి అనిల్, ధూబని శ్రీశైలం, జటంగి గొల్ల భద్రయ్య, మిడిదొడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు.





## సూర్యాపేట వార్త

## సి సి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్12:(ప్రభాత వార్త)*



జాజిరెడ్డిగూడెం మండల పరిధి లోయపల్లి గ్రామంలో ఎంజియర్ఈజి యస్ నిధులతో నిర్మించిన సి సి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసియస్ చైర్మన్ కుంట్ల సురేందరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపాక సత్యం, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు నర్సింగ్ శ్రీను గౌడ్, గుడిపెల్లి మధుకర్ రెడ్డి ఇతర ముఖ్యనాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల చరిత్ర భావి తరాలకు తెలువాలి

*తిరుమలగిరి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త.*

17 సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని తుంగతుర్తి నియోజకవర్గం, సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . నిజాం రక్కసి పాలనకు వ్యతిరేకంగా పోరాడి వీర మరణం పొందిన అమరవీరులు బండి యాదగిరి, పోరెల్ల దాస్ స్థూపాలకు పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచందరయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎం.ఎల్.సి., విమోచన కమిటీ చైర్మన్ సి. అంజిరెడ్డి, రాష్ట్ర విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. సి. అంజిరెడ్డి (లీలిది) మాట్లాడుతూ:నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న దోపిడీ, అణచివేత, ఖాసీం రజ్వి అమానుష పీడనను చరిత్ర ఎప్పటికీ మరచిపోదు. అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణకు లభించిన స్వేచ్ఛ. అని అన్నారుఅలాంటి త్యాగాల పట్ల యువత తరాలు స్ఫూర్తి పొందాలి."జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, పాతూరి కరుణ, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, సూర్యాపేట జిల్లా విమోచన కమిటీ కన్వీనర్ మన్మధ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బంగారు రాజు, దీన్ దయాళ్, మేడబోయిన యాదగిరి, హనుమంతు, కొండా సోమయ్య, మూల వెంకట రెడ్డి, వడ్డానం కిరణ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, ఫణి కుమార్, సాయి రెడ్డి, దండ మురళీధర్ రెడ్డి, దండ శ్రీనివాస్ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి, వినోద్, భూతం సాగర్తో పాటు మండల, జిల్లా నాయకులుపెద్ద సంఖ్యలో స్థానిక కార్యకర్తలు, ప్రజలు పాల్గొని అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు సన్మానం

*తిరుమలగిరి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త.*



సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని తిరుమలగిరి మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం నాడు మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవం ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి లో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందని దేశానికి ప్రధాని అయిన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన జిల్లాకు కలెక్టర్ అయిన గురువుకు శిష్యుడు అన్నారు అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారు నేటి బాలలను రేపటి పౌరులారా తీర్చిదిద్దాలని ఆమె సూచించారు మండలంలోని ఈ పాఠశాలలో పనిచేసిన ఆ పాఠశాలకు ఉపాధ్యాయులు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి । శాంతయ్య , డి సి సి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు దామర శ్రీనివాసులు , కె అశోక్ రెడ్డి , జి అశోక్ , నాగారం మండల విద్యాధికారి వి ప్రభాకర్ , మండలంలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవన స్థల పరిశీలన

*మోతె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త.*

.మోతె మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవనానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు శుక్రవారం స్థల పరిశీలన చేశారు .గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలకు జ్ఞానం అందించే వేదికలుగా గ్రంథాలయాలు నిలుస్తాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో రూ. 28 లక్షల నిధులు మంజూరైన నేపథ్యంలో మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి. బాలమ్మ, లైబ్రేరియన్ వి. శ్యాంసుందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, సామ రామ్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, సతీష్ బాబు, దోసపాటి చిరంజీవి, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## టీచర్లు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి

*సూర్యాపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో కనీసం 70 శాతం వచ్చే విధంగా, టీచర్లు, కార్యాచరణ, సిద్ధం, చేసుకోవాలని. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్స్, వెల్ఫేర్, కళాశాలలు, కేజీబివి లకు సంబంధించిన ప్రిన్సిపాల్స్ తో ఇంటర్మీడియట్ మొదటి, రెండు సంవత్సరాల అకాడమిక్ సంబంధించి సమావేశం, నిర్వహించారుఖాన్ అకాడమి, ఫిజిక్స్ వాలా లాంటి వాటిని విద్యార్థులు ఉపయోగించి పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా చూడాలని తెలిపారు. ప్రతి సోమవారం, మంగళవారం స్టాఫ్ అటెండెన్స్ 100!! హాజరవ్వాలని అత్యవసరం ఉంటే తప్ప సెలవు మంజూరు చేయకూడదని ఈ సందర్భంగా చూసి ఆదేశించారు. వచ్చే సోమవారం ప్రిన్సిపాల్స్ స్టాఫ్ తో సమావేశం నిర్వహించి ఇటీవల విద్యార్థులకి నిర్వహించిన 1, 2 టెస్ట్ లకు సంబంధించి ఫలితాలపై సమీక్ష చేయాలని తదుపరి వార్షిక పరీక్షల నాటికి ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్టు లో కనీసం 70 శాతం మార్కులు తెచ్చుకునేందుకు కార్యాచరణ లిఖిత పూర్వకంగా సంబంధిత సబ్జెక్ట్ టీచర్ నుండి నివేదిక తీసుకోవాలని తదుపరి సమావేశం సెప్టెంబర్ 22 న అట్టి నివేదికలపై సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి భాను నాయక్, జి సీ డి ఓ పూలన్, డి సీ ఓ లు పద్మ, లక్ష్మి త్రి, ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం బారులు తిరిన రైతులు

*మద్దిరాల సెప్టెంబర్ 12 ప్రభాత వార్త:*

యూరియా రావడంతో రైతులు తెల్లవారుజామున మద్దిరాల మండల కేంద్రంలోని ఆగ్రోస్ ఫెర్టిలైజర్ ఎన్ డి సి సి కార్యాలయంలో 400 బస్తాలు రావడంతో రైతులు భారీ క్యూలో నిలబడి ఒకరికి ఒకరు నెట్టుకోవడంతో పోలీసులు చేరుకొని సీఐ నరసింహ ఆధ్వర్యంలో ఎస్సై వీరన్న, మండల వ్యవసాయ అధికారిని అనిషా రోహి సహకారంతో రైతులకు టోకెల ద్వారా ఒక్కొక్క రైతుకు ఒకటి నుండి రెండు బస్తాలకు పంపిణీ చేశారు యూరియా అందని రైతులకు నిరాశ పడకుండా రైతులకు అందరికీ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

*నాగారం సెప్టెంబర్ 12 ప్రభాత వార్త.*

మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు అని బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లె ట్లపల్లి ఉప్పలయ్య అన్నారు శుక్రవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులను విమర్శించే బదులు రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు యూరియా కొరత లేకుండా రైతులు ఆదుకోవాలని సూచించారు కెసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు సుభిక్షమైన పరిపాలన చేసి రైతులను రాజుల ను చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు తుంగతుర్తి నియోజకవర్గంలో జగదీష్ రెడ్డి గాదరి కిషోర్ కుమార్ ల నాయకత్వంలో సస్య శ్యామలమైందని అన్నారు అలాంటి వారిపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని హెచ్చరించారు ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండ గాని అంబయ్య గౌడ్ బి ఆర్ఎస్ పార్టీ మండల యువజన సంఘం అధ్యక్షులు ఈదుల కిరణ్ కుమార్ బి ఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు తీగుళ్ల ప్రశాంతు తరాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తతకు దారి తీసిన ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ధర్నా

భారీ ఎత్తున తరలి వచ్చిన భూ నిర్వాసితులు..
ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా
ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం అలైన్‌మెంట్ మార్చాల్సిందే
భూమికి భూమి.. మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి
ధర్నాకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం నాయకులు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*





ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో ఉత్తర భాగం అలైన్‌మెంట్‌ను వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్ష కమిటీల ఆధ్వర్యంలో ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు చౌటుప్పల్ ఆర్డిఓకు విన్నవించుకున్నారు. అఖిలపక్షం, భూ నిర్వాసిత రైతులు జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ప్రదర్శనగా వెళ్లి ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో భూములు, ప్లాట్లు కోల్పోతున్న భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, గట్టుప్పల్ మండలాలకు చెందిన భూ నిర్వాసితులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆర్డిఓ కార్యాలయం ముందు బైఠాయించారు. ట్రిపుల్ ఆర్ వద్దు.. వుద్ద.. వ్యవసాయ భూములే ముద్దు.. ముద్దు అంటూ భారీ ఎత్తున నినాదాలు చేస్తూ తమశాంతియుత నిరసన తెలిపారు. భూ నిర్వాసితులు చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు, బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై వారికి మద్దతు తెలిపిన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి నెల్లికంటి సత్యం మాట్లాతడుతూ తాము అభివృద్ధికి వ్యతిరేకులం కాదని, ప్రభుత్వం తక్షణమే ఉత్తర భాగం ఆలైన్‌మెంట్‌ను ఔటర్ రింద్ రోడ్డుకు 40 కిలో మీటర్ల వద్దకు ఆర్చి రైతుకలు న్యాయం చేయాలన్నారు. దివీస్ పరిశ్రమ వేసే ఎంగిలి మెతుకుల కోసం ఈ ప్రాంత రైతులను మోసం చేయడం కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ చెరో దారిలో వెళ్తున్నారని, ఇది సరికాదన్నారు. కాగా పెద్ద ఎత్తున భూ నిర్వాసితులు ఆర్డిఓ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లి ధర్నా అనంతరం జాతీయ రహదారి 65పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వరయంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో కొద్ది సేపు పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసిత కమిటీ అధ్యక్షులు చింతల దామోదర్‌రెడ్డి, జాల వెంకటేశం యాదవ్, బూర్గు కృష్ణారెడ్డి, గిర్కాటి నిరంజన్‌గౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పల్లె శేఖర్‌రెడ్డి, ఉష్కాగుల రమేష్‌గౌడ్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, దబ్బటి రాములు, జాల శ్రీశైలం, సందగళ్ల మల్లేశం, నాగవల్లి దశథర, గుండె శేఖర్, మల్లేశం, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, కత్తుల లక్ష్మయ్య, శ్రీధర్‌రెడ్డి, అల్మాసిపేట కృష్ణయ్య, గోశిక కరుణాకర్, బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, చిలుకరల శ్రీనివాస్, తాడూరి పరమేష్, చిన్నం బాలరాజు, పర్వతాలు, బోరెం ప్రకాష్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, ఊడుగు మల్లేశం గౌడ్, రామనగోని శంకర్, దూడల భిక్షం, కడారి కల్పన ఐలయ్య, కె.శ్రీనివాస్‌లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా రైతులు, భూ నిర్వాసితులు, ప్లాట్లు కోల్పోయిన యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

*బీబీనగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*




మండలంలోని వెంకిర్యాల పడమటి సోమారం గ్రామాలలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సాయుధ దళాల మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా పర్యావరణ అవగాహన ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత ప్రారంభించారు. ఈ ర్యాలీ ద్వారా పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను గ్రామంలో చాటి చెప్పారు. హరితహారం కార్యక్రమానికి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. చంద్రారెడ్డి, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రంగయ్య గౌరవాధ్యక్షత వహించారు.గ్రామంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, రహదారుల పక్కన మొక్కలు నాటారు. ఆ తర్వాత వ్యవసాయ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాథమిక వైద్యశాల తదితర ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేను, వి. అర్చన వ్యవసాయ విస్తరణ అధికారి జి. సునీత, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎన్. పవనీ, డా. కె. శ్రావంతి, ముస్తఫా, మధులేటితో పాటు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైనక్రిష్ణవేణి విద్యార్థి

*రామన్నపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*



జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ లో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి రిమ్ షా సదాఫ్ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి కి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ లో జిల్లా వ్యాప్తంగా 24 పాఠశాలలు పాల్గొనగా రామన్నపేట క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి రిమ్ షా సదాఫ్ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి కి ఎంపికైనట్లు జిల్లా సైన్స్ సెమినార్ అధికారి రాజశేఖర్ ప్రకటించినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి సెమినార్ లో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థి రిమ్ షా ను, గైడ్ టీచర్ పి.మురళిని పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, పాఠశాల ఉపాధ్యాయులు రషీద్, శ్రీనివాస్, మల్లేష్, అలీం, ప్రవీణ్, పూనం దాస్, ఉమారాణి, లక్ష్మీ ్మదేవీ, మహాలక్ష్మీ ్మ, లావణ్య, వినోద, ఫరియా, విజయలక్ష్మి ్మ, కరుణ, శ్రావణి, మమత తదితరులు అభినందించారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

*వేముల బిక్షం ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

ఏచూరి సీతారాం ఆశయాలను కొనసాగిస్తామని సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే వామపక్ష రాజకీయాలకు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐ లో చేరి ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో యూనివర్సిటీ అధ్యక్షుడిగా, ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులుగా, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యులుగా, అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా అంచలంచెలుగా బాధ్యతలు నిర్వహించిన మార్క్సిస్టు మేధావి అని కొనియాడారు. సామ్రాజ్యవాదం విషయంలో, మతోన్మాదం విషయంలో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మన దేశానికి అనువయింప చేస్తూ దిశ, దశను నిర్దేశించారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు పునరంకితమై పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికన్ అధ్యక్షులు ట్రంప్ కు మోకరిల్లిపోతున్నదని, అమెరికాకు జూనియర్ భాగస్వామిగా భారతదేశాన్ని మార్చాడని అన్నారు.




## విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షునిగా బీమిడి మోహన్‌రెడ్డి



*చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం చౌటుప్పల్ మండల కమిటీ సర్వసభ్య సమావేశం శుక్రవారం కర్నాటి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా బీష్మారెడ్డి, మల్లయ్య, గోపాల్‌లు వ్యవహరించారు. నూతన అధ్యక్షునిగా బీమిడి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కానుగుల వెంకటయ్య, ఆర్థిక కార్యదర్శిగా బడుగు శ్రీరాములు, సహ అధ్యక్షులుగా ఎండి.రజాక్, ఉపాధ్యక్షులుగా ఎన్.కృష్ణయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్.నాగమణి, సహాయ కార్యదర్శిగా సిహెచ్.వీరయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి.బిక్కు, ప్రచార కార్యదర్శిగా వి.కిషోర్, జిల్లా కౌన్సిలర్‌గా కె.గీతాంజలిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మోటె సత్తయ్య, సిహెచ్.రాజయ్య, ఎం.పాండురంగాచారి, ఆగయ్య, బి.బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

ఫోటో గ్రాఫర్ల సమస్యల పరిష్కారం కోసం సంఘటిత ఉద్యమాలకు సిద్దం కావాలని ఫోటో గ్రాఫర్స్ జిల్లా ఉపాధ్యక్షులు పాలకుర్ల యాదయ్య అన్నారు. మండల ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం మండల కమిటీ అధ్యక్షులు ఓరుగంటి లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు శేఖర్, కొండ శ్రీకాంత్, నీళ్ల రాజు, నీళ్ల శివ, మొగుదాల ప్రదీప్, మందుగుల సాయికిరణ్, బొంగు మధు, వీరమల్ల శ్రావణ్ తదితరులున్నారు.

## మార్కెట్ కార్యాలయ షటర్ మడిగెలకు బహిరంగ వేళం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ముందు భాగంలో నూతనంగా నిర్మించిన వాణిజ్య సమాదాయాలకు శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో వేళం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా షాపు 1కి కర్నాటి నరేష్ రూ.12100, షాపు నెం.2కు వంగూరి పార్వతమ్మ రూ.12500, షాపు నెం.3కు దేశట్ల శ్రీనివాస్ రూ.10100, షాపు నెం.4కు బానోతు రవికుమార్ రూ.12100, షాపు నెం. 5కి కాసోజు శ్రీకాంత్ రూ.12150, షాపు నెం. 6కు కాసోజు గోవర్ధన్ రూ.11 వేల వరకు పాట పాడి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎ.సబిత, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు ఎండి.గౌస్‌ఖాన్, బోయ వెంకటేష్, మార్కెట్ కార్యదర్శి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లారీ డాక్టర్ ఢీకొని విగ్రహాలు ధ్వంసం

తిరుమలగిరి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త.

చౌరస్తాలో ఉన్న డివైడర్ కు ఢీకొనడంతో జ్యోతిరావు పూలే విగ్రహం మరియు తెలంగాణ తల్లి విగ్రహం ధ్వంసం అయ్యాయి జనగామ నుండి నల్గొండ వైపు బొంగులోడితో వస్తున్న లారీ తెలంగాణ చౌరస్తా వద్దకు వచ్చేసరికి అతనికి పిడుసు రావడంతో లారీ అదుపుతప్పి ట్రాక్టర్లు ఢీకొని రెండు వేగముగా వెళ్లి ఎక్స్ రోడ్ మధ్యలో ఉన్న డివైడర్ను ను గట్టిగా ఢీకొనడంతో డివైడర్ కు పెట్టిన గద్దె విద్యుత్తు లైట్ల కొరకు ఏర్పాటు చేస్తున్న స్తంభం జ్యోతిరావు పూలే మరియు తెలంగాణ తల్లి విగ్రహాలు ధ్వంసం అయ్యాయి ఈ తెలంగాణ చౌరస్తాలో ఫ్లైఓవర్ పనులు జరుగుతున్న క్రమంలో కొద్దిమంది వ్యాపారస్తులు మరియు ఇంటి ఓనర్లు ఇక్కడ ఫ్లైఓవర్ వద్దని చెప్పడంతో పలులు నత్త నడకన సాగుతున్నాయి ఫ్లైఓవర్ ఉన్నట్లయితే ఇలాంటి ప్రమాదాలు జరగమని ఇక్కడ స్థానిక ప్రజలు



చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా ఇలాంటి ప్రమాదాలను జరగకూడదని అనుకుంటే వెంటనే ఫ్లైఓవర్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని చేసి ఇక్కడ ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ యాక్సిడెంట్ జరగడంతో రోడ్డుకు నాలుగు దిక్కుల అంతరాయం రెండు గంటల పాటు ఏర్పడింది స్థానిక పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు ఈ యాక్సిడెంట్ పై స్థానిక ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ దే



నాగారం సెప్టెంబర్ 12. ప్రభాతవార్త/తుంగతుర్తి

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని నాగారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం నాగారం మండలం నాగారం బంగ్లా ఎక్స్ రోడ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి పై గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా రైతులు మండల కేంద్రాల్లో క్యూలైన్లు కట్టి యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జూలై ఆగస్టు నెలలో ఇవ్వాల్సిన కాళేశ్వరం జలాలను ఆలస్యంగా చేశారని, గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో ఉమ్మడి జిల్లా మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నాయకత్వంలో, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా గాదరి కిషోర్ కుమార్ నాయకత్వంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని అన్నారు. అలాంటి వ్యక్తులపై గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చేసిన వ్యాఖ్యలను నాగారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మళ్లీ ఎన్నికలు వస్తే కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండ గాని అంబయ్య, మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, మండల యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దోమల బాలమల్లు, చిప్పలపల్లి చిరంజీవి, కూరం వెంకన్న, యారాల నరసింహారెడ్డి, చిప్పలపల్లి సోమయ్య, కన్నబోయిన మల్లేష్, కుంటపల్లి సుధాకర్, తిగుళ్ళ యాదగిరి, నాగార్జున, మణికుమార్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ రెడ్డి, చిప్పలపల్లి పండు. తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మయ్య కుటుంబానికి పరామర్శ.

తిరుమలగిరి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల కేంద్రంలోని పూర్వపు ఆర్ఎస్ఎస్ కార్యకర్త రేషన్ డీలర్ సోమలక్ష్మయ్య దశదినకర్మ సందర్భముగా తిరుమలగిరి మండల కేంద్రంలో వారి చిత్రానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు గతంలో వారు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్కు సేవలందించిన విషయాన్ని మరవలేని అని అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులురాలు చల్లా శ్రీలత రెడ్డి బిజెపి నాయకులు కడియం రామచంద్రయ్య మన్మధ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మేడ పైన యాదగిరి దండ శ్రీనివాస్ రెడ్డి దీన్ దయాల్ ఇమ్మడి వెంకటేశ్వర్లు మూల వెంకటరెడ్డి రూపాని వెంకన్న సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి

నాగారం సెప్టెంబర్ 12 ప్రభాత వార్త.

నాగారం మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సింగిల్ విండో చైర్మన్ గుంతకండ్ల ముకుందా రెడ్డి అన్నారు శుక్రవారం నాగారం మండల కేంద్రంలో మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ కి 2025 26 సంవత్సరం పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సింగిల్ విండో చైర్మన్ గుంతకండ్ల ముకుందా రెడ్డి వినతి పత్రం అందజేశారు అనంతరం మాట్లాడుతూ మండలంలో ఉన్న విద్యార్థులు ఇబ్బంది పడకుండా మండల కేంద్రంలో పరీక్షా కేంద్రాలు ఉన్నట్లయితే సకాలంలో హాజరై మంచి ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు.

## జిపిఓలతో సమీక్ష సమావేశం



మోతె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త..

.తహశీల్దార్ కార్యాలయంలో సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ శుక్రవారం జిపిఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సంబంధిత పనుల పురోగతిని, ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితిని ఆర్డీఓ ఆరా తీశారు. పనులను సమయానికి పూర్తి చేయాలని, ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ వెంకన్న, డిప్యూటీ తహశీల్దార్ పుష్ప, సిబ్బంది ,పాల్గొన్నారు.

## బాల్యం నుండే పర్యావరణ అవగాహన అవసరం

.మోతె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త.



.పర్యావరణ పరిరక్షణపై చిన్న వయసు నుండే అవగాహన పెంపొందించుకోవాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సభ్యులు మాధవరెడ్డి, యంగ్ ఎర్త్ లీడర్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని నామవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రారంభోత్సవంలో వారు మాట్లాడారు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ఔషధ తోటలు, కంపోస్ట్ పిట్‌లు, వృక్షారోపణ వంటి చర్యలతో పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మదర్ ట్రీ ముందు పర్యావరణ రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి ఎల్ ఎన్ చారి, మెంటార్ కోటేశ్వరరావు, సిజిఆర్ ఫీల్డ్ జిల్లా కోఆర్డినేటర్ కత్తి కోటయ్య , గ్రీన్ క్రాస్ ఇంజనీర్ నవీన్ ,ఉపాధ్యాయులు కృష్ణయ్య, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్12:(ప్రభాత వార్త)

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో లోయపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మందుల సామెల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపి, తహసీల్దార్ శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపాక సత్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడిపెల్లి మధుకర్ ఇతర కాంగ్రెస్ నాయకులు, ఎంపీడీఓ గోపి, తహసీల్దార్ శ్రీకాంత్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

## యూరియా పంపిణీ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్12:(ప్రభాత వార్త)

జాజిరెడ్డిగూడెం మండల రైతంగాం యూరియ పంపిణీ గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులకు సరిపడా యూరియా తెచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని జాజిరెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి గణేష్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా స్వయంగా తమ పట్టాదార్ పాస్ పుస్తకం తో పాటు ఆధార్ కార్డు ఉంటేనే ఒక యూరియా బస్తా ఇస్తామన్నారు. కేవలం జాజిరెడ్డిగూడెం మండలం రైతులకు మాత్రమే యూరియా ఇవ్వబడుతుందికావున రైతులందరూ సహకరించాల న్నారు.రైతులకు వ్యవసాయానికి సరిపడా యూరియ అందుబాటులో తెచ్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు కావున ఆందోళన చెందవద్దు అని అన్నారు

## యూరియా కొరకు రైతులు పడరాని పాట్లు

తుంగతుర్తి . సెప్టెంబర్ 12 .(ప్రభాత వార్త)

యూరియా కోసం రోజు పడరాని పాట్లు పడుతున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కేంద్రానికి 1000 బస్తాల యూరియా వచ్చింది. రైతులు యూరియా కోసం వేకువ జాము నుంచే పిఎసిఎస్ వద్ద క్యూ కట్టారు. యూరియా నా రైతులకు అందించడంలో రైతు సేవా సహకార సంఘం సిబ్బంది విఫలమవుతున్నారు. దీనికి తోడు పోలీస్ సిబ్బంది కూడా తమకు అనుకూలంగా ఉన్నవారికి అదనంగా డబ్బులు తీసుకొని టోకెన్లు ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి తిరుగుతున్న ఒక్క బస్తా కూడా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు . రైతులు తమ ఇళ్లకు వెళ్లిపోయిన తర్వాత రాత్రి పూట టోకెన్లు ఇస్తున్నారని రైతులు అంటున్నారు . కొంతమంది రైతులు కలిసి బస్తాలు తీసుకొని ఒకే ఆటోలో వేసుకొని వెళ్లడానికి ప్రయత్నం చేస్తే రైతులు అడ్డుకొని ఆందోళన వ్యక్తం చేసి ఆటోను ఆపివేసి ఒకరికి ఇన్ని బస్తాలు ఎలా ఇస్తారని అడ్డుకున్నారు దీంతో ఉద్రిక్తత నెలకొంది ఒక దశలో పిఎసిఎస్ కేంద్రాన్ని మూసివేశారు .పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు సర్ది చెప్పి మళ్లీ పిఎసిఎస్ కేంద్రాన్ని ఓపెన్ చేసి బస్తాలు ఇవ్వడం ప్రారంభించారు. పిఎసిఎస్ సిబ్బంది అధికారులు క్యూలైన్ ఏర్పాటుచేసి క్రమ పద్ధతిలో యూరియాను సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

## బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



ఐక్యమత్యంగా ఉంటూ అందరూ కలిసి ముందుకు వెళ్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి సూర్యాపేట బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ప్రతి ఒక్కరు అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తోడ్పాటుగా ఉండాలని అన్నారు. మీకు ఎప్పుడు నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు సూర్యాపేట బులియన్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెం సింహాద్రి యాదవ్, కోశాధికారి బుర్రి మధుసూదన్, గౌరవ అధ్యక్షులు గుణగంటి రాములు, అంతటి రాములు, ముఖ్య సలహాదారులు అంతటి కృష్ణ, బోనగిరి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు గుండ ఉపేందర్, బొల్లోజు బ్రహ్మచారి, నరేంద్రుని లింగమూర్తి, గుణగంటి సతీష్, అంతటి జానీ, చీకూరి సందీప్, కార్యదర్శులు, సహాయ కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్రుగొండ దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బూర బాల సైదులు, ఉప్పల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు చెక్

**కేంద్రాల ఏర్పాట్లల్లో ఐకెపి సెంటర్లకే అధిక ప్రాధాన్యత**

**పిఎసిఎస్ ల సెంటర్ల ఏర్పాటుకు భారీగా కుదింపు**

**వానాకాలం ధాన్యం కొనుగోలు ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు**

**భారీగా ఆదాయ వనరులను కోల్పోనున్న సహకార సంఘాలు**

***భువనగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:***

రాబోయే వానాకాలం ధాన్యం కొనుగోలు ఏర్పాట్లలో సహకార సంఘాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటి వరకు ప్రధాన భూమిక వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీసీలు) సెంటర్లకు ఈసారి భారీగా కోత పెట్టి, అధిక ప్రాధాన్యతను ఐకేపీసెంటర్లకే కల్పించినట్టు సమాచారం.ఇప్పటివరకు పీఏసీసీల సెంటర్ల ద్వారా గిరాకీగా సాగిన ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అనేక అవకతవకలుచోటుచేసుకున్నాయని, అక్రమ రవాణాలు, బిల్లులలో జోక్యం, తప్పుడు బరువులు వంటి అంశాలపై పలు ఫిర్యాదులు అందడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు.దీంతో సహకార సంఘాలు పెద్ద ఎత్తున ఆదాయ వనరులను కోల్పోయే పరిస్థితి నెలకొంది. పీఏసీసీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నడపడం వలన సంఘాలకు మిల్లర్లు, ట్రేడర్లు, మధ్యవర్తుల ద్వారా భారీగా రాబడులు లభించేవి. ఈసారి ఆ అవకాశాలన్నీ కుదిపివేయడంతో సహకార రంగానికి గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయం.వానాకాలం ధాన్యం కొనుగోలు ఏర్పాట్లలో ఇప్పటికే అధికార యంత్రాంగం నిమగ్నమై ఉంది. జిల్లావారీగా కేంద్రాల లెక్కలు, రవాణా విధానాలు, రైతుల రిజిస్ట్రేషన్లు పూర్తి దశలో ఉన్నాయి. ఇకపై రైతులు ఎక్కువగా ఐకేపీ సెంటర్ల ద్వారా తమ పంటను విక్రయించాల్సి ఉంటుంది.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరుగుతుందనే భరోసా అధికార వర్గాలు ఇస్తున్నప్పటికీ, సహకార సంఘాలు మాత్రం ఈ నిర్ణయంతో ఆర్థికంగా దెబ్బతింటామని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.అక్రమాలకు చెక్...నిత్యము అక్రమాల సుడిగుండంలో ఆరోపణలు వెలబడుతున్న తరుణంలో రాబోయే వానాకాలం సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సహకార సంఘాలకు జిల్లా అధికార యంత్రాంగం భారీ షాక్ ఇవ్వనుంది.. 2021 22 ఖరీఫ్ సీజన్లో 278 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే అందులో 182 ప్రాథమిక సహకార కేంద్రాలకే,అదే 2021 22 సంవత్సరంలో ఏర్పాటుచేసిన రబీ సీజన్లో 287 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తే అందులో 197 కేంద్రాలు పీఏసీఎస్ లకే కేటాయించారు. ఖరీఫ్ 2022 23 సంవత్సరంలో 303 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తే అందులో 210 సహకార సంఘాలకే ,రబీ 2022 23 సంవత్సరంలో 320 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తే వాటిలో 228 కేంద్రాలు సహకార సంఘాలకే, ఖరీఫ్ 2023 24 సంవత్సరంలో 274 కేంద్రాలు ఏర్పాటు చేస్తే అందులో 182 కేంద్రాలు పిఎసిఎస్ లకే కేటాయించారు .రబీ 2023 24 సంవత్సరంలో 317 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే అందులో 220 కేంద్రాలు సహకార కేంద్రాల ఆధ్వర్యంలో కొనసాగాయి. అదే 202425 రబీ సీజన్లో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే అందులో 237 కొనుగోలు కేంద్రాలు పిఎసిఎస్ ఆధ్వర్యంలోని కొనసాగాయి. ప్రస్తుతం వచ్చే వానకాలం సీజన్లో 325 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా అధికార యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంటే అందులో కేవలం సహకార సంఘాలకు 81 కేంద్రాలు మాత్రమే కేటాయించేలా సంబంధించిన శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తుంది .ఇందులో 14 ఎఫ్ పి ఓ కేంద్రాల మినహా మిగిలిన కేంద్రాలన్నీ ఐకెపి కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# పరవళ్ళు తొక్కుతున్న మూసి

**బీబీనగర్ పోచంపల్లి రాకపోకలు బంద్‌పై ఓవర్ బ్రిడ్జ్ పూర్తి**

**కాకపోవడంతో ప్రజలకు తప్పని తిప్పలు**

***బీబీనగర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:***






వరుసగా కురుస్తున్న వర్షాలతో మూసి పరవాళ్ళు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని రుద్రవెల్లి జూలూరు గ్రామాల మధ్య గల మూసి వంతెన పై నుండి నీరు ఉదృతంగా ప్రవహిస్తున్నది. దీంతో బీబీనగర్ పోచంపల్లి మండలాల కలిపే రోడ్డు కావడంతో ఈ మార్గాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసిన ప్రతీసారి ఈ మార్గం లో మూసి పరవాళ్ళు తొక్కుతూ ప్రవహించడంతో ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా స్తంభించి పోవడం ఇది పరిపాటిగా మారింది. బస్సులు బంద్ కావడం తో ప్రయాణికులు, ప్రజలు విద్యార్థులు ప్రతిసారి ఇబ్బందులకు గురి కావడం తప్పడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హాయంలో పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ఐల శేఖర్ రెడ్డి వంతెనను నిర్మించేందుకు పనులు మొదలుపెట్టిన అవి వివిధ కారణాలతో అర్ధాంతరంగా ఆగిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినప్పటికిని బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిలిచి నిర్మాణాలను పూర్తి చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇటీవల జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి బ్రిడ్జి నిర్మాణం కోసం కోరడం జరిగింది. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలై నిర్మాణం పూర్తి అవుతుందని స్థానిక నాయకులు చెబుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవతో విద్య నిర్మాణం పూర్తి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ కీలక ఆదేశాలు

***ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:***





ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని తుక్కాపురం, కూరెళ్ల గ్రామలలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. , ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయ, ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఫోటో కాప్చర్ చేయనవి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. అనంతరం కూరెళ్ల గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయో అవి ఏ ఏ దశల్లో ఉన్నాయని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు అయిన ఫాతిమా ఇల్లు స్లాబ్ దశ కూడా పూర్తి అయి ఫైనల్ పనులు జరుగుతున్న ఇంటిని పరిశీలించారు. మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీఓ పద్మావతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధిపై దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన బీర్ల

***బీవనగిరి ,సెప్టెంబర్ 12ప్రభాతవార్త:***



రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక చర్చ జరిగింది.అలాగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై కూడా మంత్రి సురేఖ, ఎమ్మెల్యే అయిలయ్య సమీక్షి ంచారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, భక్తుల వసతి గృహాలు, ప్రసాదాల పంపిణీ కేంద్రాలు, సాంస్కృతిక వేదికలు వంటి సౌకర్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఎమ్మెల్యే అయిలయ్య మాట్లాడుతూ యాదగిరిగుట్ట ఆలయం తెలంగాణ ఆధ్యాత్మిక కేంద్రమే కాకుండా దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించే కేంద్రంమని,అభివృద్ధి పనులు పూర్తి అయితే భక్తులకు మరింత సౌకర్యాలులభిస్తాయన్నారు.పండుగ సమయంలో వచ్చే భారీ రద్దీని సాఫీగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు తప్పనిసరని అన్నారు.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వం భక్తుల సౌకర్యం, ఆలయ వైభవం, సంప్రదాయాలకు సమాన ప్రాధాన్యత ఇస్తోందని, రాబోయే దసరా ఉత్సవాలు గాంభీర్యంగా, శోభాయమానంగా జరగడానికి అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గంలోని దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం కొరకు పనిచేయాలి

***మిర్యాలగూడ. సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:***

కార్మిక సంఘాలు కార్మికుల హక్కుల సాధన తోపాటు సంక్షేమ కొరకు పనిచేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగుల పల్లి మండలంలో ని కుక్కడం లో గల విశాఖ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ యూనియన్ గుర్తింపు యూనియన్ కొరకు శుక్రవారం జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ కెవి!! ఐఎన్టీయూసీ పానెల్ సంయుక్త విజయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్యానెల్ సభ్యులను స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపరిశ్రమలో 70 ఓట్ల గాను 43 ఓట్లతో కూటమి ప్యానెల్ సిఐటియుపై విజయ కేతనం ఎగరవేసిందన్నారు. కార్మికులు ఎంతో నమ్మకం, విశ్వాసంతో కూటమి ప్యానెల్ గెలిపించినందుకు వారి నమ్మకాన్ని, ఆశలను వమ్ము చేయకుండా యాజమాన్యాన్ని కి,కార్మికులకు అనుసంధానంగా విజయం సాధించిన కూటమి ప్యానెల్ సభ్యులు పనిచేసి వారి హక్కుల తో పాటు సంక్షేమానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలన్నారు. అందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సామ వెంకన్న, సభ్యులు మేడి సుందర్, ఎన్. వేణు, నూ కవంగు నాగయ్య, వెంకన్న, శేఖర్, శ్రీనివాస్, రామలింగయ్య, మల్లేష్, విజయ్, కందుల శ్రీనివాస్, హరిబాబు తదితరులున్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

కోదాడ డి.ఎస్.పి శ్రీధర్‌రెడ్డి



**కోదాడ,సెప్టెంబర్12,ప్రభాతవార్త:** కోదాడ సబ్ డివిజన్ పరిధిలోని కోదాడ, హుజూర్‌నగర్ రెండు నియోజకవర్గాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు.శుక్రవారం స్థానిక డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ సరిహద్దు నుండి అక్రమంగా ఇసుక లారీలో, ట్రాక్టర్లలో తరలిస్తే వాహనాలను సీజ్ చేసి నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కింద కేసులు నమోదు చేస్తామన్నారు.అక్రమంగా ఇసుక రవాణా చేసిన, పేకాట ఆడిన, పశువుల అక్రమ రవాణా వంటి వాటిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. అక్రమ వ్యాపారాలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని, ఇట్టి విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. గంజాయి, పేకాట, పశువులు, ఇసుక అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడే వారి వివరాలు తమ కార్యాలయం నెంబర్ 8790207855 కు,జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686057, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ప్రజా ఉద్యమాలకు స్పూర్తి సాయుధ పోరాటం

**మునగాల సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఉద్యమాలకు స్పూర్తి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమేనని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు.శుక్రవారం సిపిఎం పార్టీ నేలమర్రి గ్రామశాఖ ఆధ్వర్యం లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల వెట్టి చాకిరి విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి నిజాం పోలీస్ రజాకార్లు, నెహ్రూ సైన్యం కాల్పులకు 1949 డిసెంబర్ 30న అమరుడైన కామ్రేడ్ ఘనంగి పావయ్య స్తూపం వద్ద ఎర్రజెండాను ఎగరేస్తూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ ఆయన మాట్లాడుతూ మునగాల పరిగణ ప్రాంతంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం చారిత్రాత్మకమైనది అన్నారు.ఈ పోరాటం ఈ కరుడు గట్టిన భూస్వామ్య దోపిడీ దౌష్ట్యానికి నాటి హైదరాబాదు పాలకుడైన నిజాం రాజరిక పాలనకు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగి, నాలుగువేల మంది కమ్యూనిస్టు వీరకిషోరులు బలైయ్యారని 3వేల గ్రామాలలో గ్రామ రాజ్యాలు నిర్మించారని,10 లక్షల ఎకరాల భూమిని వ్యవసాయ కూలీలకు భూమిలేని,పేద రైతులకు పంచి పెట్టారని ఈ పోరాట ఫలితంగా వెట్టిచాకిరి విధానం రద్దు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,రామ్‌చరణ్,మంగమ్మ,ఉపేందర్ గోపయ్య, కోటయ్య, బిసుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి ఏడుగురు జిపిఓ ల నియామకం బాధ్యతల స్వీకరణ

**మునగాల,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త:**



మండలంలోని రెవెన్యూ గ్రామాల వారిగా నూతనంగా నియామకమైన గ్రామ పాలనఅధికారులు (జిపిఓ)లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు స్థానిక తహసీల్దార్ సరిత తెలిపారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలానికి ఏడుగురు గ్రామ పాలన అధికారు లు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నియామకం కాగా వారికి రెవెన్యూ గ్రామాల వారీగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.వారి లో పి పాపయ్య గణపవరం,కొక్కిరేణి,ఎస్‌కే బాలసైదా, మాధవరం నేలమర్రి,వి.రవితేజ, ఆకుపాముల,పి గోపీనాథ్, బరకత్ గూడెం,బి జానకి రాములు, మునగాల,డి పద్మ తాడువాయి,కలకోవా, ఎస్ఎంపేట,ఎం అనంతయ్య రేపాల గ్రామ పాలన అధికారులుగా బాధ్యతలు స్వీకరించినట్లు చెప్పారు.ఈ సమావేశం లో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ ఆర్ఐ లు రామారావు,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ

**రాజాపేట,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త :**



రాజాపేట మండలం రఘునాథపురం ఎస్ ఎస్ ఎన్ ఎమ్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం భువనగిరి రోటరీ క్లబ్ సౌజన్యంతో సీనియర్ రొటేరియన్ మాజీ రోటరీ క్లబ్ అధ్యక్షులు సింగబోయిన నరసింహ యాదవ్, మాజీ డిష్ట్రిక్ట్ గవర్నర్ దాతృత్వంతో ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.మనోజ్ కుమార్ వ్యవహరించగా ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి చందా రమేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సైకిళ్ల దాత అయిన సింగబోయిన నరసింహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులకు ఉన్నత చదువులే లక్ష్యంగా వారికి కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నానని, పిల్లలందరూ బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరుతేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత రోటరీ క్లబ్ అధ్యక్షులు పి. ఆగేశ్వరరావు,సెక్రెటరీ వెంకటనారాయణ,ఇతర సీనియర్ రొటేరియన్ లుపాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలి

**తుర్కపల్లి,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**




సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదం విషయంలో, మతోన్మాదం విషయంలో మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని మన దేశానికి అనువదం పజేస్తూ దిశా దశను నిర్దేశించిన ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, ఆవుల కలమ్మ,తుటి వెంకటేశం ,సిఐటియు నాయకులు కట్కూరి వెంకటేశం, పల్లె విగ్నేష్ పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి సీతారాం ఏచూరి

**కోదాడ, సెప్టెంబర్12,ప్రభాతవార్త:**



మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. దేశం గర్వం చదగ్గ గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఆయన నిరంతరం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, లౌకికవాదం కోసం, పరితపించే గొప్ప నాయకుడు అన్నారు.దేశవ్యాప్తంగా బిజెపి మతోన్మాద చర్యలను ఎండగట్టడంలో ఏచూరి ప్రధాన పాత్ర పోషించారా న్నారు.దేశ రాజకీయాల్లో అరుదైన ముద్ర వేసుకున్నారన్నారు.పార్టీ పట్టణ అధ్యక్షుడు ముత్యాలు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వర్‌రావు, సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ సూర్యనారాయణ,సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కుక్కడపు నలిని,దాసరి శ్రీను,ఎస్.కె రహిమాన్,నక్క గోపి,కాసాని కిషోర్,రాపోలు సూర్య నారాయణ,వైవీరాంజనేయులు, రాముడు,రామారావు,వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, పావ చారి, వీరబాబుపాల్గొన్నారు.

## గీత కార్మికులకు 4 వేల పెన్షన్ ను ఇవ్వాలి

**తుర్కపల్లి ,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



కల్లుగీత కార్మికులకు 4 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు అన్నారు.శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం 10 వ మండల మహాసభను మండల అధ్యక్షుడు రామగోని శ్రీరామమూర్తి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తన ఎన్నికల మేనిఫెస్టోలో కల్లుగీత కార్మికులకు పెన్షన్ 2000 నుండి 4000 రూపాయలు పెంచి అందిస్తామని చెప్పి 20 నెలలు గడిచిన ఇంతవరకు పెంచలేదని అన్నారు.చేతి వృత్తుల లోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత కార్మిక వృత్తి అని ఇట్టి వృత్తిని కల్లుగీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితుల్లో వృత్తిలో కొనసాగుతున్నారని,ఇట్టి వృత్తిపై ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు.జిల్లా అధ్యక్షుడు రాగిర్ కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలో వృత్తిపై ఆధారపడి 350 సొసైటీలో 14,262 మంది గీత కార్మికులు చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం వృత్తిలో ప్రమాదాల నివారణ కోసం ఇస్తామన్న కాటమయ్య రక్షణ కవచాలు ఇప్పటివరకు 600 మందికి ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య,మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్, ఆఫీస్ బేరర్లు కూరెళ్ల రాజాలు,బబ్బూరి శోభ,లింగంపల్లి విజయ్,భాగానల వెంకటేష్, పాముల రాజు,పనగట్ల రాజనర్సయ్య,గడ్డమీది నిఖిల్,కొండం నాగరాజు, లింగంపల్లి ప్రసాద్,ఉట్కూరి సంతోష్,అల్వాల నరసింహులు,పూజారి నరేందర్, వంజాల పాండు,కర్రె ఉపేందర్,కోశాధికారి రామగోని వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్లు కొండం బాలరాజు,పనగట్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్ నియోజకవర్గ స్థాయి పోటీలల్లో శాంతినగర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**అనంతగిరి సెప్టెంబర్ 12 ప్రభాత వార్త:** కోదాడ పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారని మండలం పరిధిలోని శాంతినగర్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమరావు తెలిపారు.నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో అద్భుత ప్రతిభతో పోటీలలో విశేషంగా రాణించి,తమ పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.పాఠశాల బాలుర జట్టు విజేతలుగా నిలవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని జిల్లా స్థాయి పోటీలలో తమ ప్రతిభను మరల నిరూపించుకోవాలని కాంక్షించారు. పాఠశాల విద్యార్థులు కేవలం చదువులలోనే కాకుండా క్రీడలలోనూ ప్రతిభ కనబరుస్తుండటం గర్వకారణమని,పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు మేము ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఇస్తుంటామని,ఈ విజయం మా పాఠశాల క్రీడాకారుల,శిక్షకుల సహకారం,తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలితమేనని రాబోయే జిల్లా స్థాయి పోటీలలో కూడా మా విద్యార్థులు మరింత రాణిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ ఫిజికల్ డైరెక్టర్ గోవింద్ రెడ్డి ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

## తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం దేశానికి తలమానికం

చెక్క వెంకటేష్

**ఆలేరు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశానికి తలమానికమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. ఈనెల 11 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధరైతాంగ పోరాటల వారోత్సవాలు సీపీఐ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా శుక్రవారం ఆలేరు పట్టణంలోని బస్టాండు వద్ద గల కట్కూరి సుశీలమ్మ రామచంద్ర రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధరైతాంగ పోరాటంలో కట్కూరి దంపతుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. రజాకార్లకు దేశముఖులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన ఘనత కట్కూరు దంపతులదని ఆయన అన్నారు.తెలంగాణ సాయుధరైతాంగ పోరాట వారోత్సవాల్లో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,రాజు,రవి పోతు ప్రవీణ్,సామి,ఆంజనేయులు, శ్రీను, ఆంజనేయులు,జంగసరళ, నీలమ్మ మోతె భవాని, సంపత్,జార బిక్షపతి, పూలమ్మ,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి

జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి

*గుండాల, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*

మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆయన ఆకస్మికంగా తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. రెవెన్యూ సదస్సులో ఇప్పటివరకు వచ్చిన 736 దరఖాస్తుల్లో కేవలం 68 మాత్రమే పరిష్కారం అయినట్లు తేలింది. ఇంకా సాదా బైనామా కింద 122, పిఓటి కింద 22, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారం కోసం 22 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తహసీల్దార్ వివరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలను కాలయాపన చేయకుండా, తక్షణం క్షేత్రస్థాయిలో విచారణ చేసి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయాలి తప్ప కారణాలు లేకుండా ఏ ఒక్క రైతు అర్జీని తిరస్కరించవద్దని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వం ఇప్పటికే సాదా బైనామాల పరిష్కారం కోసం ప్రత్యేక ఆదేశాలు ఇచ్చింద ని, రైతులు



కార్యాలయాల చుట్టూ తిరగకుండా, సమస్యలను ఒకే వేదికపై పరిష్కరించాల ని, లబ్ధిదారులు కార్యాలయానికి వచ్చినప్పుడు వారి సమస్యలను ఓపికగా విని తగిన చర్యలు తీసుకోవాలని, ముక్కుబడిగా విధులు నిర్వహిస్తే బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ వెంట తహసీల్దార్ ఎస్. హరికృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ నీలిమ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభుదాస్, రికార్డర్ అసిస్టెంట్లు కృష్ణ, వెంకన్న, నాగార్జున, మాధవి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, రైతుల సమస్యల పరిష్కారం కోసం అధికారులు వేగవంతంగా పనిచేయాలని, ఇకపై పెండింగ్ దరఖాస్తులపై ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని రెవిన్యూ అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

# డాక్టర్ అశోక్ ని సస్పెండ్ చేసిన కలెక్టర్

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*



మండలంలోని కూరెళ్ల గ్రామంలో పల్లె దవాఖానను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం పల్లె దవాఖానలో నిర్వహిస్తున్న ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. పల్లె దవాఖానలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అశోక్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తు ప్రతి రోజు విధులకు సరిగా రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే సస్పెండ్ చేయాలని ఎంఎల్‌హెచ్‌పీకి ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

*భువనగిరి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*



17 నుండి అక్టోబర్ 2 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం, దేశం బలంగా ఉంటుందని, ఈ నేపథ్యంలో పక్షం రోజులు గ్రామ స్థాయి నుండి మున్సిపాలిటీ వరకు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ప్రతి మహిళా ఆరోగ్య శిబిరంలో నిపుణులైన వైద్యులను నియమించి అవసరమైన పరీక్షలు చేయాలని సూచించారు. మాతశిశు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రాథమిక దశలోనే క్యాన్సర్ వంటి వ్యాధులను గుర్తించే పరీక్షలు తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లలో చదువుతున్న బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థుల్లో రక్తదానం పై అవగాహన పెంచాలని, అన్ని రక్త బ్యాంకుల్లో రక్త నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ ప్రత్యేకంగా సికిల్ సెల్ అనీమియా సమస్యపై గర్భిణీ స్త్రీలకు 12వ వారంలోనే పరీక్షలు నిర్వహించాలని, ఆంటినేటల్ కేర్, ఇమ్యూనైజేషన్ పై దృష్టి పెట్టాలని, ఆడపిల్లల్లో అనీమియా, మెన్స్ట్రువల్ సైకిల్ పై అవగాహన కల్పించాలని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు ప్రతి శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ, విద్యా, శిశు సంక్షేమ, మున్సిపల్ శాఖలు వైద్య ఆరోగ్యశాఖతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి స్థాయిలో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ అదనపు డైరెక్టర్ కళ్యాణి, జెడ్పీ సీఈవో శోభారాణి, డీఆర్డిఒ. నాగిరెడ్డి, డిప్యూటీ డీఎం హెచ్ ఓ యశోద, డీఈఓ కె.సత్యనారాయణ, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ డీసిహెచ్ఎస్ చిన్ననాయక్, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, పిహెచ్‌సి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల క్రమబద్దీకరణ వేగవంతం చేయాలి

*గుండాల సెప్టెంబర్ 12(ప్రభాతవార్త):*




గుండాల మండలంలో భూముల క్రమబద్దీకరణ వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా గుండాల మండల తహశీల్దార్ కార్యాలయానికి జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డికి వచ్చిన సందర్భంగా మద్దెపురం రాజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల మండల పరిధిలో నవాబుపేట రిజర్వాయర్ కింద సాగునీటి కాలువల కోసం రెండుసార్లు భూములు కోల్పోయిన రైతుల రికార్డులు వెంటనే సరి చేయాలన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో కులము, ఆదాయము, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, రేషన్ కార్డులలో పేర్లు మార్పులు చేర్పులు, పౌతీ, ముటేషన్, ఆర్ఎస్ఆర్ సవరణ, పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులు సరి చేయడంలో సిబ్బంది తీవ్ర జాప్యం చేస్తున్నారని వివరించారు. రెవెన్యూ కార్యాలయంలో పనుల జాప్యాన్ని నివారించి వేగవంతం చేయాలని, దానికి అనుగుణంగా పరిపాలన సౌలభ్యం కొరకు అదనపు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లను గ్రామ పరిపాలన అధికారులను నియమించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ కోరారు.

# సురవరం జీవితం నేటియువ తరానికి ఆదర్శం

ఎంపీ చామల, ఎమ్మెల్యే కూనంనేని


*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త*

ఎర్రజెండా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిపిఐ యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లింగబసవ గార్డెన్ లో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టులు లేకుండా చేయడానికి కగార్ పేరిట మావోయిస్టులను హతమారుస్తున్నారని, మార్చి 26 నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని మోదీ, అమిత్ షాలు సైన్యాన్ని ఉపయోగించి మావోయిస్టులను ఎన్కౌంటర్ చేస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎర్ర జెండా చరిత్ర ఉందని, ప్రపంచంలో ఎర్రజెండా లేని దేశం లేదని మానవాళి ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందని అన్నారు. కమ్యూనిస్టుల ఖిల్లా నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఎర్రజెండాకు పూర్వ వైభవం తీసుకురావడానికి పార్టీ శ్రేణులు రాజీలేని సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం నుంచి తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా విలువలతో కూడిన జీవితాన్ని గడిపిన మాజీ పార్లమెంటు సభ్యులు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి జీవితం నేటి యువతరానికి, రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయంగా ఉంటుందని అన్నారు. పార్లమెంటు లేబర్ స్టాండింగ్ ఒక కమిటీ సభ్యులుగా ఉండి దేశంలో ఏ పేదవాడు ఆకలితో అలమటించవద్దని జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడంలో క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. రెండు మార్లు పార్లమెంటు సభ్యుడుగా గెలిచి భవిష్యత్తు తరాల కోసం అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలకు పునాదులు వేసిసురవరం సుధాకర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ముందుకు వెళుతున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో నల్గొండ పార్లమెంటు నుంచి గెలుపొందిన సురవరం సుధాకర్ రెడ్డి కి కేంద్ర మంత్రి పదవిలో అవకాశం వచ్చినప్పటికీ తనకు ఆ మంత్రి పదవి వద్దని దేశంలో ఆకలి చావులతో పేదలు చనిపోకుండా ఉండటానికి వంద రోజులు ఉపాధి కల్పించే జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిన పేదల పక్షపాతి సురవరం అని కొనియాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సమస్యలతో పాటు దేశ సమస్యలపై ప్రజల గొంతుకగా పార్లమెంటులో పోరాడిన యోధుడు సురవరం మరణం దేశానికి తీరని లోటుగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యేల్, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ జనార్ధన్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు తదితరులు ప్రసంగించారు, ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, బచ్చనగొని గాలయ్య, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, సిపిఐ సీనియర్ నాయకులు పాశికంటి లక్ష్మినర్సయ్య, రేగు సిద్దయ్య, కట్కూరి రాంగోపాల్ రెడ్డి, పుట్ట రమేష్, దాసరి లక్ష్మయ్య, గనబోయిన వెంకటేష్, చింతల మల్లేష్ బ్రద్ద వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరులకు బీమా సౌకర్యం కల్పించాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ

*భువనగిరి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)గొర్రెల, మేకల*



పెంపకదారులకు ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ డిమాండ్ చేశారు. గురువారం రాత్రి భువనగిరి మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమారు 15 గొర్రెలు మృతి చెందగా, మరో 10 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే దయ్యాల నరసింహ జీఎంపీఎస్ మండల కమిటీతో కలిసి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సంఘం నాయకుల సమక్షంలో గాయపరిచిన కారు యజమానితో చర్చించి, ప్రమాదంలో నష్టపోయిన గొర్రెల కాపరి వద్దే బీరప్ప కుటుంబానికి రూ. 2 లక్షల 25 వేల రూపాయలు నష్టపరిహారంగా ఇప్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగొర్రెల మేకల పెంపకదారులు కష్టపడి జీవనోపాధి కొనసాగిస్తున్నారన్నారు. అనుకోని ప్రమాదాలు, రోడ్డు దుర్ఘటనలు తరచూ జరుగుతుండటంతో పెంపకదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో టిడిపి ప్రభుత్వ కాలంలో ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండేదని, కానీ తరువాత రద్దు చేశారున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి, గొర్రెలు, మేకలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పెంపకదారుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాక జహంగీర్, మండల సహాయ కార్యదర్శి వద్దే జమదగ్ని, సంఘ నాయకులు వద్దే రమేష్, వద్దే అంజయ్య, వద్దే కొమురయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, శ్రీశైలం, వద్దే పాండు, వద్దే నరేష్, గౌతం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర కొండల్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

<u>మఠంపల్లి. సెప్టెంబర్ 12 ప్రభాతవార్త.</u>

మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెం గ్రామ పంచాయతీ వర్కర్ గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు వాటర్ ట్యాంకులు పడి గాయాలయి హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన బుర్ర కొండలు కుటుంబానికి 20 లక్షలు ఎక్స్రే షియా ప్రకటించాలని శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ వర్కర్స్ సి ఐ టి యు ఆధ్వర్యంలో మఠంపల్లి హుజూర్నగర్ ప్రధాన రహదారిపై భకమంతుల గూడెం వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బక్కమంతుల గూడెం గ్రామ పంచాయతీ వర్కర్ గా పని చేస్తున్న బుర్ర కొండలు వాటర్ ట్యాంక్ లో పడి తలకు బలమైన గాయాలకు గురై నిమ్స్ లో చికిత్స పొందుతూ మరణించడం బాధాకరమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ గా పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు భద్రత లేకుండా పోతున్నదని రాష్ట్రం లో ప్రమాదాలకు గురై చనిపోతున్న కనీసం ప్రభుత్వం నుండి ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వడం లేదని చాలి చాలని వేతనాలతోనెల నెల వేతనాలు రాకున్నా



ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం కొరకు మురికి కాలువలో చెత్త చెదారం తీసి విధి లైట్లు వేసి అనునిత్యం వీధులు శుభ్రం చేస్తున్న కార్మికులకు ప్రమాద బీమా లేక పోవడం అన్యాయమన్నారు. వారు చనిపోతే దహన సంస్కారాలకు 10 వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటూ పోతున్నారని దీంతో బాధిత కుటుంబాలు వీధిన పడుతున్నారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారుజిల్లాలో ఈ నెల రోజుల కాలం లోనే నడిగూడెం, మోతే మండలం, ఈ రోజు మట్టం పల్లి మండలం బక్కమంతుల గూడెం లో కొండలు మరణించారు... ఈ రకంగా జిల్లా లో ఏదో ఒక కారణంగా గ్రామ పంచాయతీ వర్కర్ చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దళిత కుటుంబానికి చెందిన మల్టీ పర్పస్ వర్కర్ గా పని చేస్తూ ఉన్నాడు.డ్యూటీ లో ఉంటూ చనిపోయారు.కాబట్టి జిల్లా కలెక్టర్ తేజస్ నంద పవార్ ప్రమాదం పై విచారణ చేసి ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలనీ, కుటుంభం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, ప్రతీ గ్రామ పంచాయతీ వర్కర్ కి ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, న ఆయనడిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇచ్చిన హామీ మేరకు రాస్తారోకో విరమించారు. కొండలు భౌతిక ఖాయం పై పూలమాలలు వేసిశ్రద్ధాంజలి ఘటించారుఈ సందర్భంగా కొండలు బౌతిక శరీరం పై పూల దండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి సోమపంగి రాధాక్రిష్ణ, ది।గిగీ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ, సిటీటియు మండల కన్వీనర్ రన్ మియా,దిశి। మండల కార్యదర్శి పున్నయ్య గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు సైదానాయక్,రహీం దేవదానం,మైసయ్య, వీర స్వామి,నరేష్,శ్రీను, కోటేశ్వరి,విమల,సంతోషం, సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు

# సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

<u>గట్టుప్పల్ ప్రభాతవార్త 12</u>

భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రధమ పాత్ర పోషించిన గొప్ప నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శివర్గ సభ్యులు కర్నాటి సుధాకర్ శుక్రవారం తెలిపారు.సిపిఎం జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా గట్టుప్పల మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి గౌరవ నివాళులు తెలుపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ముందుకొచ్చి కృషి చేయాల్సిన బాధ్యత ఉన్నట్లు పిలుపునిచ్చారు. దక్షి ణాది రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి సీతారాం ఏచూరి అహర్నిశలు కృషి చేసిన నాయకుడని, ప్రత్యేకంగా ఢిల్లీ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో గొప్ప నాయకుడిగా ఆల్ ఇండియా కార్యదర్శిగా సేవలు అందించిన వ్యక్తి అని



వివరించారు.విద్యార్థి దశ నుంచి ప్రజల పీడనాన్ని అరికట్టడం, శ్రామిక వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేసిన అద్భుత వ్యక్తి అని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులను ఏకీకృతంగా ముందుకు నడిపించేందుకు తమ పరాక్రమం చాటుకున్న మహనీయుడిగా సీతారాం ఏచూరి గుర్తించదగిన వ్యక్తి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు టేకుమట్ల కృష్ణ, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహం, రైతు సంఘం మండల అధ్యక్షుడు ముసుకు బుచ్చిరెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు ఎండి రబ్బాని, కర్నాటి యాదయ్య, పసుపుల చెన్నయ్య, బొబ్బల చంద్రయ్య, ఖమ్మం నరసింహా, మస్నం మల్లయ్య తదితరులు పాల్గొని స్మరణార్థ పూలమాలలు అర్పించారు.

# పట్టుబడ్డ అంతరాష్ట్ర గంజాయి ముఠా

<u>దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త</u>

:అక్రమంగా టయోటా ఇన్నోవా కారులో రవాణా చేస్తున్న గంజాయి వాహనాన్ని మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామ శివారులో దమ్మపేట పోలీసులకు పట్టుబడ్డ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. అక్రమ రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. మీడియా సమావేశంలో పాల్వంచ డి.ఎస్.పి ఆర్ .సతీష్ కుమార్, అశ్వరావుపేట సీఐ పింగిలి నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు. దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్వారి గూడెం గ్రామ శివారులో అశ్వరావుపేట సీఐ పింగిలి నాగరాజు సూచనలు మేరకు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టగా అనుమానాస్పదంగా టయోటా ఇన్నోవా కారు ఈఏ 1724 (దొంగ నెంబర్) (అసలు నెంబరు)



టీబీ 10 డి యు 0831 పాల్వంచ వైపు నుండి దమ్మపేట వైపుకు వస్తున్నా వాహనాన్ని ఆపిన ఆపకపోవడంతో కొద్ది దూరం వెంబడించి ఆపి విచారించగా కారులో అక్రమంగా 43 లక్షల విలువ గల 86 కేజీల గంజాయిని చెన్నైకు రవాణా చేస్తున్నారని తెలుసుకొని కారులో ప్రయాణిస్తున్న నిందితులు ఆరుగురుని అరెస్ట్ చేసామని వెల్లడించారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని ,పట్టుబడిన వారిలో పనగుడు శివకృష్ణ ఎన్ డి ఆర్ ఎఫ్ లో కానిస్టేబుల్ గా చేస్తూ డిప్యూటేషన్ మీద ఎన్డీఆర్ఎఫ్ లో పనిచేస్తున్నట్టు



గుర్తించామని ఇతను చెన్నైకి గంజాయి ట్రాన్స్ పోర్టరుగా ఉన్నాడని తెలిపారు. మిగతా నలుగురు తమిళ నాడు కు చెందిన వారిని, మరో ముగ్గురు పరారీ లో ఉన్నారని తమిళనాడు, ఒరిస్సా, రాజ మండ్రికి చెందిన వారిగా వెల్లడించారు. టయోటా ఇన్నోవా కారు ను, గంజాయి తరలించడానికి ఉపయోగించిన 4 సెల్ ఫోన్లు, ఒక ఐడి కార్డును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నాలుగు బస్తాల్లో సరఫరా చేస్తున్న 40 ప్యాకెట్ల గంజాయి స్వాధీన పరుచుకు న్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ి తెలియజేశారు.

## మాదిగ కుల పెద్దగా పొట్టేపంగు వీరయ్య



<u>హుజూర్ నగర్ రూరల్ ,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త</u>

హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో గ్రామ మాదిగ కుల పెద్దలు సమావేశం శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ మాదిగ కుల పెద్దగా పొట్టేపంగు వీరయ్య మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మాదిగల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు.అనంతరం వీరయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## నియోజకవర్గ స్థాయి ఎస్ జి ఎఫ్ పాఠశాల క్రీడలు



<u>హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :</u>

హుజూర్ నగర్ నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ పాఠశాలల ఎస్ జి ఎఫ్ క్రీడలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడలను ఎంపీడీవో లావణ్య, సీఐ.జి చరమందరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, నోడల్ ఆఫీసర్ బీరెల్లి శ్రీనివాస రెడ్డి ఎంఈఓ సైదా నాయక్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా నియోజక వర్గ స్థాయి ఏడు మండలాల ప్రభు త్వ పాఠశాల విద్యార్థులకు అండర్ 14, 17 బాలుర ఖోఖో, కబడ్డీ పోటీ లను నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక నిర్వహిం చారు. ఈ పోటీల్లో భాగంగా ఖో ఖో అండర్ 14 బాలుర విభాగం లో హుజూర్ నగర్ ప్రభుత్వ పాఠ శాల మొదటి స్థానం, మఠంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు ద్వితీయ స్థానం సాధిం చారు. అలాగే అండర్ 17 బాలు ర ఖో ఖో పోటీలో నేరేడుచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం, గరిడేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండో స్థానం సాధించారు. అండర్ 14 బాలుర కబడ్డీ పోటీల్లో మేళ్ల చెరువు బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల మొదటి స్థానం, చింత ల పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం పొందారు. అలాగే అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలో నేరేడు చర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లు మొదటి స్థానం పొందగా, మఠంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వా హకులు తెలిపారు. ఈ క్రీడా పో టీల్లో పాల్గొని విద్యార్థులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు మాజీ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ భోజన వసతి కల్పించగా, విజేత లకు బహు మతులను బక్కమంతుల గూ డెం కు చెందిన ఇరిగేల నరేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యా యులు జనార్దన్ రెడ్డి, దేవి శెట్టి రవి, వల్లపుదాసు మైసయ్య గౌడ్, ఇతర వ్యాయామ ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ముఖద్వారం నిర్మాణానికి విరాళం

<u>హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 12,ప్రభాత వా</u>



వేపలసింగారం గ్రామం లో నిర్మిస్తున్న శ్రీ మద్విరాట్ పోతులూరి గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ముఖద్వారం నిర్మాణానికి లక్ష యాభై వేల విరాళం అందించారు. దేవాలయ కమిటీ వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కుందూరు గుర్వారెడ్డి , రాములమ్మ జ్ఞాపకార్ధం వారి పెద్ద కుమారుడు కోటిరెడ్డి ,ఆదిలక్ష్మి మ్మ దంపతులు, వారి చిన్న కుమారుడు సుదర్శన్ రెడ్డి ,మనోజ్ఞలు దేవాలయ నిర్మాణ కమిటీ వారికి లక్షా యాభై వేలు రూపాయలు అందజేసినట్లు తెలిపారు.అనంతరం దేవాలయ కమిటీ వారు వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. దేవాలయ నిర్మాణానికి సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.